**నారావారిపల్లె చేరుకున్న సీఎం చంద్రబాబు**

సంక్రాంతి పండుగ జరుపుకునేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన స్వగ్రామం నారావారిపల్లె చేరుకున్నారు. చంద్రబాబు కుటుంబం ప్రతి ఏడాది సంక్రాంతి పండుగను సొంతూర్లోనే జరుపుకోవడం ఆనవాయతీగా వస్తోంది. నందమూరి బాలకృష్ణ కుటుంబం కూడా సంక్రాంతి వేడుకల కోసం నారావారిపల్లె వస్తుండడం తెలిసిందే. నిన్న మధ్యాహ్నమే నారావారిపల్లె చేరుకున్నారు.


# నిజం చెపుతాం


Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | సోమవారం | 13-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 332 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## నిజం చెపుతాం న్యూస్

### క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నేరేడుచర్ల జనవరి 12 ( నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన భారీ నీటిపారుదుల పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం నిజం చెపుతాంన్యూస్ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన భారీ నీటిపారాధల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిజం చెపు తాం న్యూస్ దినపత్రిక నియోజకవర్గ వార్తల సేకరించి ప్రశంసాలు పొందుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ వార్ తాసిల్దార్ సైదులు గౌడ్ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి కౌన్సిలర్లు రణపంగా నాగయ్య లలితా భరత్, బైరెడ్డి జితేందర్ రెడ్డి ,భాష ,పాలకవీడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుబ్బారావు మండల కాంగ్రెస్ నాయకులు మోతిలాల్ నాయక్, మాజీ ఎంపీపీ గోపాల్, నాయక్ జిల్లాకాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అవసరం ఉన్న చోట విపక్ష నేతల అనుభవాన్ని ఉపయోగించుకుంటాం

**హాజరైన సీఎం రేవంత్ రెడ్డి**

**తాను ఎవరి సలహాలైనా స్వీకరిస్తానన్న సీఎం**

**మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం**

**- తనకు ఎలాంటి భేషజాలు లేవని స్పష్టీకరణ**

**విపక్ష నేతలు అయినా సరే, వారి అనుభవం అవసరం**

హైదరాబాద్,జనవరి12,(నిజం చెపుతాం) మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ... విపక్ష నేతలు అయినా సరే, వారి అనుభవం అవసరం అనుకుంటే తప్పకుండా స్వీకరిస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పలు రాష్ట్రాల్లో అధికార, విపక్షాలు అని తేడా లేకుండా అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడుతున్నాయని అన్నారు. తనకు ఎటువంటి భేషజాలు ఉండవని, ఎవరి నుంచైనా సలహాలు తీసుకుంటానని స్పష్టం చేశారు. విద్యాసాగర్ రావు వంటి వ్యక్తుల అనుభవం రాష్ట్రానికి ఎంతో అవసరం అని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందేలా పాటుపడుతున్నామని అన్నారు. మనం పోటీ పడాల్సింది అమరావతితో కాదని... ప్రపంచ నగరాలతో అని తమ వైఖరిని చాటిచెప్పారు. కేంద్రం చేయూత అందిస్తేనే రాష్ట్రాల అభివృద్ధి పరిపూర్ణమవుతుందని... మెట్రో, ఆర్ఆర్ఆర్ అంశాల్లో సహకారం అందించాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశానని రేవంత్ వెల్లడించారు.



## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్...

**ముగ్గురు నక్సల్స్ మృతి**

- బీజాపూర్‌లో భద్రతా బలగాలు
- మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు
- ఘటనా స్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలు
- పేలుడు పదార్థాలు గుర్తింపు

- ఇంకా కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

2

## శరద్ పవార్ రాజకీయాలకు తెరపడినట్లే...

**- అమిత్ షా**



శిర్డీ, జనవరి12,(నిజం చెపుతాం) ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్పై కేంద్ర హోంమంత్రి 'అమిత్ షా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మహారాష్ట్రలో 1978 నుంచి పవార్ ఓ రకమైన రాజకీయాలు చేశారని..ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా విజయంలో వాటికి తెర పడినట్లయ్యిందన్నారు. తద్వారా రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న తమ సంకల్పం నెరవేరిందని చెప్పారు. శిర్డీలో భాజపా ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతూ.. పవార్, ఉద్ధవ్ ఠాక్రేల స్థానమేంటో మహారాష్ట్ర ప్రజలు చూపించారని అన్నారు. "మహారాష్ట్రలో 1978లో శరద్ పవార్ భిన్నమైన రాజకీయాలను మొదలుపెట్టారు. కానీ, 2024 ఎన్నికల్లో ప్రజలు వాటిని తిరస్కరించారు. అదేవిధంగా ఉద్ధవ్ ఠాక్రే కుటుంబ, ద్రోహ రాజకీయాలు కూడా తిరస్కరణకు గురయ్యాయి. వాళ్లిద్దర్నీ ఇంటికి సాగనంపిన ప్రజలు.. భాజపాతో పాటు నిజమైన శివసేన, ఎన్సీపీలను గెలిపించారు" అని అమిత్ షా పేర్కొన్నారు. వారి ఓటమితో మహారాష్ట్రలో అస్థిర రాజకీయాలకు ముగింపు పడినట్లు అయ్యిందని చెప్పారు.ముఖ్యమంత్రిగా, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిగా పనిచేసిన శరద్ పవార్ అనేక సహకార సంస్థలకు నేతృత్వం వహించినప్పటికీ రైతు ఆత్మహత్యలను మాత్రం ఆపలేకపోయారని అమిత్ షా దుయ్యబట్టారు. కేవలం మోదీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకుంటోందని, రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు.



## రాజేంద్రనగర్‌లో చిరుత కలకలం

- రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వాకర్స్ కు కనిపించిన చిరుత
- విశ్వవిద్యాలయం విద్యార్థుల్లో ఆందోళన

హైదరాబాద్,జనవరి12,(నిజం చెపుతాం) హైదరాబాద్ రాజేంద్రనగర్ లో మరోసారి చిరుత కలకలం సృష్టించింది. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆదివారం మార్నింగ్ వాక్ చేస్తున్నవారు చిరుతను చూసి భయభ్రాంతులకు గురయ్యారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్దకు వచ్చిన చిరుత అక్కడి నుంచి చెట్లలోకి వెళ్లిపోయినట్లు వాకర్స్ తెలిపారు. చిరుత పాద ముద్రలను వాకర్స్ గుర్తించారు.ఈ విషయం తెలియడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. రాజేంద్రనగర్‌లో ఇంతకుముందు కూడా చిరుత సంచారం కలకలం రేపింది. నాలుగేళ్ల క్రితం హిమాయత్ సాగర్ వాలంటరీ రీసెర్చ్ ఫ్యామ్ హౌస్ సమీపంలో ఆవులపై చిరుత దాడి చేసింది.

## ప్రతి నిరుపేదకూ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి పొన్నం**

- స్థలం ఉన్నవారిని తొలుత ఎంపిక చేస్తామని వివరణ
- కొత్త రేషన్ కార్డుల జారీకి క్షేత్ర స్థాయిలో పరిశీలన



హైదరాబాద్,జనవరి12,(నిజం చెపుతాం) హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో స్థలం ఉన్నవారికే తొలి ప్రాధాన్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడికీ ఇల్లు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను వేగంగా పూర్తిచేసి అర్హులకు అందజేస్తామని చెప్పారు. ఈమేరకు ఆదివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులు, లోకల్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంత్రి సమీక్ష నిర్వహించారు.



## చార్జీల మోత మోగిస్తున్న ప్రైవేటు ట్రావెల్స్..

- సంక్రాంతి రద్దీతో టికెట్ ధరలు విపరీతంగా పెంచేసిన ప్రైవేటు ట్రావెల్స్
- టికెట్ ధర కంటే మూడు నాలుగింతలకుపైగా వసూలు
- సొంతూళ్లకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

2

జనవరి12,(నిజం చెపుతాం) తెలుగు ప్రజల అత్యంత పెద్ద పండుగ సంక్రాంతి. పండుగపూట సొంతూరికి వెళ్లి కుటుంబ సభ్యులు, బంధువులతో నాలుగు రోజుల పాటు ఆనందంగా గడపాలని భావిస్తున్న వారికి ప్రయాణ కష్టాలు తప్పడం లేదు.

## క్రీడాకారిణిపై 62 మంది ఐదేళ్లుగా అత్యాచారం

- కేరళలో వెలుగు చూసిన దారుణం
- బాధితురాలు 13 ఏళ్ల వయసులో ఉన్నప్పటి నుంచే ఆమెపై అకృత్యాలు
- కోచ్‌లు, తోటి ఆ టగాళ్లు కూడా దారుణం

2



## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సెకండ్ లిస్టు వదిలిన బీజేపీ

- 29 మందితో రెండో జాబితాను విడుదల చేసిన బీజేపీ
- రెండో జాబితాతో కలిపి మొత్తం 58 మంది అభ్యర్థుల ప్రకటన

2



## 26 నుంచి రైతు భరోసా పథకం అమలు




- రైతు భరోసా మార్గదర్శకాలు విడుదల
- పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ.12 వేలు
- డీబీటీ పద్ధతిలో రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయనున్న ప్రభుత్వం

హైదరాబాద్,జనవరి12,(నిజం చెపుతాం) సంక్రాంతి పండుగ వేళ తెలంగాణ సర్కార్ రైతులకు తీపి కబురు అందించింది. రైతు భరోసాకు సంబంధించి కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ నెల 26 నుంచి రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ. 12వేలు పెంచినట్లు తెలిపింది. ఈ మేరకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. భూభారతిలో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూములకే ఈ సాయం దక్కనుంది. వ్యవసాయ యోగ్యం కాని భూములను రైతు భరోసా నుంచి తొలగించాలని స్పష్టం చేశారు.

## దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు...

**- ఏ2గా విక్టరీ వెంకటేశ్**



2

- ఓ స్థల వివాదంలో నాంపల్లి కోర్టు ఆదేశాలు
- వెంకటేశ్, రానా, తదితరులపై కేసు
- పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన ఫిలిం నగర్ పోలీసులు

## యూపీలో పరువు హత్యలు..

- మూడేళ్ల పాప సహా వృద్ధురాలిని చంపిన దుండగులు
- పదేళ్ల క్రితం పక్కింటి యువకుడితో పారిపోయిన కూతురు
- పెళ్లి చేసుకుని చెన్నైలో కాపురం పెట్టిన జంట

2



## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్...

**మొదటిపేజీ తరువాయి..**

ఛత్తీస్‌గఢ్‌లో ఆదివారం మరో ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారని పోలీసులు ప్రకటించారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల సంయుక్త బృందం యాంటి–నక్సలైట్ ఆపరేషన్ చేపట్టిందని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్), డిస్ట్రిక్ట్ ఫోర్స్‌కు చెందిన సిబ్బంది ఉమ్మడిగా ఈ ఆపరేషన్ నిర్వహించారని, సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని సుందర్‌రాజ్ వివరించారు. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలను గుర్తించామని తెలిపారు. చనిపోయిన ముగ్గురు మావోయిస్టులు యూనిఫామ్‌లో ఉన్నారని వివరించారు.కాగా, ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. గతేడాది నవంబర్ నుంచి నక్సల్స్ ఏరివేత ఆపరేషన్లు జోరుగా కొనసాగుతున్నాయి. 2025లో వేర్వేరు ఎన్‌కౌంటర్లలో కలిపి ఇప్పటికే 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. నారాయణపూర్, దంతేవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో అటవీప్రాంతంలో మూడు రోజులపాటు జరిగిన యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో ఇద్దరు మహిళలు సహా ఐదుగురు నక్సల్స్ చనిపోయారు. జనవరి 6న ఈ ఆపరేషన్ ముగిసింది.ఇక జనవరి 9న సుక్మా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృత్యువాతపడ్డారు. జనవరి 3న రాయ్‌పూర్ డివిజన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక నక్సలైట్ హతమయ్యాడు. గతేడాది 2024లో రాష్ట్రంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో మొత్తం 219 మంది నక్సలైట్లను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి.

## చార్జీల మోత మోగిస్తున్న ప్రైవేటు ట్రావెల్స్

**మొదటిపేజీ తరువాయి.**

•తెలుగు ప్రజల అత్యంత పెద్ద పండుగ సంక్రాంతి. పండుగపూట సొంతూరికి వెళ్లి కుటుంబ సభ్యులు, బంధువులతో నాలుగు రోజుల పాటు ఆనందంగా గడపాలని భావిస్తున్న వారికి ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. హైదరాబాద్ నగరం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు సొంతూళ్లకు క్యూకడుతుండటంతో బస్సులు, రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. ప్రత్యేక బస్సులు, ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నా అవి కూడా నిమిషాల వ్యవధిలో నిండిపోతున్నాయి. దీంతో ప్రయాణీకులు ప్రైవేటు బస్సులను ఆశ్రయిస్తున్నారు.ప్రయాణీకుల రద్దీ, డిమాండ్ నేపథ్యంలో ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు ఇబ్బడి ముబ్బడిగా టికెట్ ధరలను పెంచేసి ప్రయాణీకులను దోపిడీ చేస్తున్నారు. ప్రైవేటు బస్సుల టికెట్ ధరలు చూస్తే విమానం మోత మోగుతోంది. సాధారణ టికెట్ ధర కంటే మూడింతలు, నాలుగింతలు వసూలు చేస్తున్నారు. సాధారణ రోజుల్లో హైదరాబాద్ నుంచి విశాఖపట్టణానికి వెళ్లే ఏసీ స్లీపర్ బస్సుల్లో టికెట్ ధర రూ.4వేలు ఉండేది. అయితే ఇప్పుడు రూ.6 వేలకుపైగానే ప్రైవేటు ట్రావెల్స్ వాళ్లు వసూలు చేస్తున్నారు. అలాగే సాధారణ రోజుల్లో ఏసీ సీటర్ బస్సులో గరిష్ఠంగా రూ.1,849 వసూలు చేసేవారు. కానీ ఇప్పుడు రూ.5,500 లకుపైగా వసూలు చేస్తున్నారు. అదే వోల్వో బస్సు అయితే ఏకంగా రూ.7 వేలు చెల్లించాల్సి వస్తుంది. హైదరాబాద్ నుంచి విజయవాడకు వోల్వో బస్సు ప్రయాణానికి రూ.4 వేలు చెల్లించాల్సి వస్తుందని ప్రయాణీకులు వాపోతున్నారు. ఈ ట్రావెల్ ఏజన్సీల దందా చాటుమాటుగా ఏమీ జరగడం లేదు. మొబైల్ యాప్స్, వెబ్‌సైట్లలో టికెట్ ధరలను స్పష్టంగా ప్రదర్శిస్తున్నాయి. ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు టికెట్ ధరలను భారీగా పెంచేసి ప్రయాణీకులను దోపిడీ చేస్తున్నా అధికారులు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. పండుగ దగ్గర పడటంతో గత్యంతరం లేక ప్రయాణీకులు ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల్లో అత్యధిక ధరలను చెల్లించి సొంతూళ్లకు పయనమవుతున్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు... సెకండ్ లిస్టు వదిలిన బీజేపీ

**మొదటిపేజీ తరువాయి.**

**- ఇటీవలే ఆప్ నుంచి బీజేపీలో చేరిన ప్రియాంక గౌతమ్‌కు కొండ్లీ టికెట్ ఇచ్చిన అధిష్టానం**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో బీజేపీ అభ్యర్థుల రెండో జాబితాను విడుదల చేసింది. రెండో జాబితాలో 29 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా, తాజాగా విడుదల చేసిన జాబితాతో కలిపి బీజేపీ ఇప్పటి వరకూ 58 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఢిల్లీ మాజీ సీఎం మదన్ లాల్ ఖురానా తనయుడు హరీశ్ ఖురానా మోతీ నగర్ నుంచి బరిలో దిగనున్నారు. ఇటీవలే ఆప్ నుంచి బీజేపీలో చేరిన ప్రియాంక గౌతమ్ కొండ్లీ నుంచి పోటీ చేస్తున్నారు. పార్టీ ఢిల్లీ ఉపాధ్యక్షుడు కపిల్ మిశ్రా కరావల్ నగర్ నుంచి బరిలో దిగుతున్నారు.కపిల్ మిశ్రా గతంలో ఆప్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగానూ బాధ్యతలు నిర్వహించారు. అయితే కొన్ని రాజకీయ కారణాలతో 2017లో అప్పటి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో మిశ్రా 2019లో బీజేపీలో చేరారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 5న జరగనుండగా, 8న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు. ఆప్ మాత్రం ఇప్పటికే మొత్తం అభ్యర్థులను ప్రకటించగా, కాంగ్రెస్ కొంత మంది పేర్లను విడుదల చేసింది. బీజేపీ మరో 12 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**- సాతునూరి వెంకటేశ్వర్లు**

మిర్యాలగూడ జనవరి 12 (నిజం చెపుతాం న్యూస్)మిర్యాలగూడ మండల పరిధిలోని చిల్లాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ ప్రజలు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయం గుడి చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని గ్రామ యువతకు ఉత్సాహం నింపేలా స్పోర్ట్స్ పాయింట్ టీషర్టులను స్వయంగా తన నిధులతో అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సాతునూరి వెంకటేశ్వర్లు, "క్రీడలు మనశ్శాంతి, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి. గ్రామ యువత అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రతి ఒక్కరు క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలి" అన్నారు. గ్రామ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లికంటి అంజయ్య, మల్లికంటి రేణుబాబు, శ్రీనయ్య, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు, జాజుల నాగయ్య, అనుముల సతీష్, సైదాచారి, రవి నాయక్, మోదాల చిన్న వెంకన్న, లక్ష్మీనారాయణ, కాశయ్య, మల్లికంటి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారిణిపై 62 మంది ఐదేళ్లుగా అత్యాచారం

**- 15 మంది అరెస్ట్.. 40 మందిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు - మొదటిపేజీ తరువాయి.**

ఓ క్రీడాకారిణి (18)పై 62 మంది ఐదేళ్లుగా అత్యాచారానికి పాల్పడుతున్న దారుణ ఘటన కేరళలో వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఇప్పటికే 15 మందిని అరెస్ట్ చేశారు. మరో 40 మందిపై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. బాధితురాలు 13 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు పొరుగింటి వ్యక్తి బలవంతంగా ఆమెను తన ఇంట్లోకి తీసుకెళ్లి పోర్న్ చిత్రాలు చూపించాడు. ఆపై స్నేహితులతో కలిసి అఘాయిత్యానికి పాల్పడ్డాడు.బాలిక పోటీల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్లినప్పుడు తోటి ఆటగాళ్లతోపాటు కోచ్‌లు కూడా ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారు. అయితే, ఈ విషయాన్ని ఆమె ఎప్పుడూ తల్లిదండ్రులకు చెప్పలేదు. తండ్రి సెల్‌ఫోన్‌ను బాధిత యువతి వాడుకునేది. దీంతో ఆ ఫోన్‌లోని కాంటాక్ట్ లిస్టులో ఉన్న వారే ఆమెపై ఈ దారుణానికి పాల్పడినట్టు తెలిసింది. కేరళ సమాఖ్య సొసైటీ వలంటీర్లు ఇటీవల క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లినప్పుడు ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. దీనిపై తీవ్రంగా స్పందించిన మహిళా కమిషన్ మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించింది.

# దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు...

**మొదటిపేజీ తరువాయి.**

**- పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన ఫిలిం నగర్ పోలీసులు**

డెక్కన్ కిచెన్ హోటల్ వివాదంలో సినీ హీరో దగ్గుబాటి వెంకటేశ్ కుటుంబంపై కేసు నమోదైంది. ఈ కేసు ఎఫ్ఐఆర్ లో విక్టరీ వెంకటేశ్ ను ఏ2గా పేర్కొన్నారు. నందకుమార్ అనే వ్యక్తికి, దగ్గుబాటి కుటుంబానికి డెక్కన్ కిచెన్ హోటల్ స్థలం విషయంలో వివాదం నడుస్తోంది. 2022లో జీహెచ్ఎంసీ సిబ్బంది, బౌన్సర్లతో కలిసి దగ్గుబాటి కుటుంబం ఈ హోటల్ ను కొంతమేర ధ్వంసం చేసింది. నందకుమార్ దీనిపై హైకోర్టును ఆశ్రయించడంతో... ఆ స్థలంలో ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని, యథాతథ స్థితిని కొనసాగించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ... గతేడాది జనవరిలో దగ్గుబాటి ఫ్యామిలీ ఆ హోటల్ ను పూర్తిగా నేలమట్టం చేసింది. దాంతో నందకుమార్ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. నిన్న నందకుమార్ పిటిషన్ ను విచారించిన కోర్టు... దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఫిలింనగర్ పోలీసులను ఆదేశించింది. అంతేకాకుండా, హైకోర్టు ఆదేశాల ఉల్లంఘనపైనా చర్యలు తీసుకోవాలని పోలీసులకు స్పష్టం చేసింది. నాంపల్లి కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో... ఫిలింనగర్ పోలీసులు దగ్గుబాటి ఫ్యామిలీపై 448, 452, 458, 120 (బి) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ లో ఏ1గా దగ్గుబాటి సురేశ్, ఏ2గా వెంకటేశ్, ఏ3గా దగ్గుబాటి రానా, ఏ4గా దగ్గుబాటి అభిరామ్ లను పేర్కొన్నారు.

# యూపీలో పరువు హత్యలు..

**మొదటిపేజీ తరువాయి.**

**- ఆ జంటకు పుట్టిన బిడ్డను, యువకుడి తల్లిని హత్య చేసిన తండ్రీకొడుకులు**

పక్కింటి యువకుడితో కూతురు పారిపోవడాన్ని తలవంపులుగా భావించిందా కుటుంబం.. పదేళ్లు గడిచినా వారిలో ప్రతీకార వాంఛ తగ్గలేదు. అదునుచూసి మూడేళ్ల పాపను, 55 ఏళ్ల వృద్ధురాలిని దారుణంగా హతమార్చారు. ఆ పసికందు తమ కూతురు సంతానమేనని కూడా పట్టించుకోలేదు. ఈ దారుణ సంఘటన ఉత్తరప్రదేశ్ లోని హయత్ నగర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రామ్ నాథ్, ప్రేమ్ పాల్ ఇద్దరూ ఒకే కమ్యూనిటికి చెందిన వారు. పదేళ్ల క్రితం ప్రేమ్ పాల్ కూతురు ఆశాదేవి రామ్ నాథ్ కొడుకు విజయ్ కుమార్ తో పారిపోయింది. ఇద్దరూ పెళ్లి చేసుకుని చెన్నైలో కాపురం పెట్టారు. కూలీపని చేసుకుంటూ బతుకుతున్నారు.మూడేళ్ల క్రితం ఈ జంటకు కూతురు పుట్టగా కల్పన అని నామకరణం చేశారు. భార్యాభర్తలు ఇద్దరూ పని చేస్తుండడంతో కల్పనకు ఆరు నెలలు నిండగానే తీసుకెళ్లి నాయనమ్మకు అప్పగించారు. అప్పటి నుంచి కల్పన హయత్ నగర్ లో తాత రామ్ నాథ్, నాయనమ్మ గీతాదేవి వద్ద పెరుగుతోంది. అయితే, కూతురు ఆశాదేవి లేచిపోయి పెళ్లి చేసుకోవడం తమ కుటుంబానికి అవమానంగా భావించిన ప్రేమ్ పాల్ పగతో రగిలిపోయాడు. పదేళ్లు గడిచిపోయినా ప్రేమ్ పాల్ కుటుంబంలో ప్రతీకార వాంఛ తగ్గలేదు. ఈ క్రమంలోనే రామ్ నాథ్ లేని సమయంలో ఆయన భార్య గీతాదేవిని, మనవరాలు కల్పనను ప్రేమ్ పాల్, ఆయన కొడుకు కలిసి దారుణంగా హత్య చేశారు. కల్పన తనకూ మనవరాలేననే విషయం కూడా ప్రేమ్ పాల్ పట్టించుకోలేదు. ఈ హత్యలపై విజయ్ కుమార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు.

# ప్రజల తరపున ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారు

**- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అక్రమ అరెస్టు**

**- బీబీనగర్ పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు**





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 12(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శనివారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై జరిగిన సంఘటనకు ఉద్దేశించి ఆదివారం రోజు నిరసనగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డిని పోలీసులు అక్రమ అరెస్టు చేసి బీబీనగర్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఈ సందర్భంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డి మీడియా ముందు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పై రేవంత్ రెడ్డి పై ప్రశ్నించే హక్కు నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరునికి ఉంది అని రాజ్యాంగంలో కల్పించబడింది అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే అణిచివేత అవినీతి అబద్ధాల మోత కాంగ్రెస్ అంటేనే హింస ధ్వంస కాంగ్రెస్ పాలన అంటేనే కూల్చివేతలు కాల్చివేతలు పేల్చివేతలు ఇది ప్రజా పాలన కాదు, రాక్షస పాలన ఎక్కడ జరిగే అన్ని విషయాలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. అని అన్నారు. రాజ్యాంగ నిరంకుశ ప్రభుత్వంలో అన్ని కాలరాస్తున్నారు. ప్రజల తరపున ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారు. అని దీనికి సరైన సమాధానం రాష్ట్ర ప్రజలే సమాధానం చెప్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, యువజన విభాగం నాయకులు ధర్మేందర్ రెడ్డి,పాక్స్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, హిందుస్థాన్ సాంగ్ అధ్యక్షులు గదే నరేందర్ రెడ్డి,జిల్లా నాయకులు కుతాడి సురేష్,వల్లాపు విజయ్,దాండబోయిన బాలరాజు,గాజుల నవీన్, జి.శ్రీశైలం,మోతే,మనోహర్,నాగారం నరేష్,మిర్యాల శేషు, బిఆర్ఎస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రోద్భలంతోనే కాంగ్రెస్ గుండాలు రెచ్చిపోతున్నారు

**-రాజకీయంగా ఎదుర్కోలేకే కాంగ్రెస్ హింసాత్మక చార్యులకు పాల్పడుతుంది..సట్టు తిరుమలేష్**



రాజాపేట,జనవరి12(నిజంచెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై శనివారం కాంగ్రెస్ అనుబంధం ఎన్ ఎస్ యు ఐ చేసిన దాడిని తీవ్రంగాతీవ్రంగా ఖండిస్తున్నామని,బీఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్అన్నారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల కార్యాలయాల పైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు అలవాటుగా మారిందని ఇది ప్రజాస్వామ్యం లో మంచి పరిణామం కదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్భలంతోనే కాంగ్రెస్ కుండాలు రెచ్చిపోతున్నారని తెలంగాణలో ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం తెస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నిస్తే దాడులు చేస్తుందని మండిపడ్డారు. అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక కాంగ్రెస్ పార్టీ తన గుండాలను పంపి దాడులు చేయించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మోసపూరితమైన పథకాలతో ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చిందన్నారు.10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో ఈ రాష్ట్రంప్రశాంతంగా ఉందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గుండా రాజ్యాంగ మారిందని ఎద్దేవా చేశారు. 60 లక్షల సభ్యత్వాలు ఉన్న మేము తలుసుకుంటే మీ పార్టీ కార్యాలయాలు కనుమరుగు అయిపోతాయని, మరోసారి ఇలాంటి దాడులు పునారావృతమైతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర నాయకులు మధుసూదన్ రెడ్డి, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఉపేందర్, ఎర్ర గోకుల జస్వంత్,బెడిదే వీరేష్,గుంటి కృష్ణ,నాగిర్తి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అరెస్టు...

**- బీఆర్ఎస్ నాయకులు తీవ్ర నిరసన**

మిర్యాలగూడ జనవరి 12 (నిజం చెపుతాం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడులను నిరసిస్తూ శాంతియుత నిరసన చేపట్టిన బీఆర్ఎస్ కార్యకర్తలతో పాటు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావును పోలీసులు అరెస్టు చేశారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండించిన భాస్కర్ రావు మాట్లాడుతూ, "ప్రతిపక్షాలను అణిచివేయాలనే ఉద్దేశంతో పోలీసులు బలం ప్రదర్శించడం అప్రజాస్వామిక చర్య" అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున వెంటనే అరెస్టు చేసిన కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# సైనిక్ గ్రూప్ ద్వారా పేద విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఐలయ్య



ఆలేరు జనవరి 12 (నిజం చెపుతాం) సైనిక గ్రూప్ ద్వారా త్రివిధ దళాలు,స్టేట్ పోలీస్ ఉద్యోగం సాధించాలి అనే పట్టుదల ఉన్నవారి కోసం మీకు మేము అండగా ఉన్నామని సైనిక గ్రూప్ వాళ్ళు సోషల్ మీడియా ద్వారా వివిధ జిల్లాలలో ఉన్న పేద విద్యార్థులను పరిగణలోకి తీసుకొని దేశ సేవలో చేరాలనుకునే పేద విద్యార్థుల కోసం ఆదివారం నాడు సైనిక గ్రూప్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బండారి ప్రసాద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా భారత సైన్యంలో చేరాలనుకునే పేద విద్యార్థులకు ఉచిత పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ విషయమై ఐలయ్య మాట్లాడుతూ సైనిక గ్రూప్ ద్వారా ఇలాంటి మంచి కార్యక్రమం చేయడం నాకు చాలా ఆనందంగా ఉందని సైనిక గ్రూప్ ద్వారా ఇప్పటిదాకా 100 మందికి పైగా భారత సైన్యంలో చేరడం చాలా సంతోషకరమైన విషయమని అలాగే ఇంకాను రెండు తెలుగు రాష్ట్రాలలో ఎవరైతే భారత సైన్యము లో చేరాలనుకునే పేద విద్యార్థులకు అండగా ఉండడం,అలాగే వాళ్లకు కావాల్సిన స్టడీ మెటీరియల్,జిల్లాల వారీగా వారికి అందించడమే సైనిక గ్రూపు నిర్వాహకులు చౌహాన్ కృష్ణ,లోకేష్ తదితరులు వారిని అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు దూసరి వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం,జనవరి12,(నిజం చెపుతాం): కాంగ్రెస్ పార్టీ నాయకులు దూసరి వెంకటేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ్మా, కాంగ్రెస్ పార్టీ యూత్ కార్యదర్శి ఉప్పల నాగరాజు,గునిగంటి రాజు,విడం సాయి కిషోర్ నేత,దూసరి నారాయణ,పత్రికా విలేఖరి సింగం కృష్ణ,చిలువేరు అంజయ్య,ఈసా ఖాన్,బొమ్మని రఘు,దూసరి శ్రీశైలం,సికిలమెట్ల ప్రసాద్,క్రీడాకారులు,అభిమానులు తదితరులు,పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి ఇరుముడి వేడుకలు ఉచిత ఎగ్జామ్స్ ప్యాడ్లతో బత్తుల తులాభారం



## - స్వామి ఇరుముడి వేడుకలో బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ జనవరి 12 (నిజం చెపుతాం న్యూస్)మిర్యాలగూడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈ రోజు ప్రత్యేకంగా నిర్వహించిన పొలిమేడు ఆశ్రమం స్వాముల ఇరుముడి కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. స్వాములకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పొలిమేడు ఆశ్రమం ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసే ఎగ్జామ్స్ ప్యాడ్‌లతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని తులాభారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ సభ్యులు పాల్గొన్నారు. అయ్యప్ప భక్తులతో కలిసి ఎమ్మెల్యే పూజల్లో పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు.



# ఎన్సీసి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

ఆలేరు జనవరి 12 (నిజం చెపుతాం) జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి విభాగం ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.పాఠశాల నుండి వివేకానంద విగ్రహ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి,వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేశారు.ఈ సందర్భంగా ఎన్ సి సి అధికారి దూడల వెంకటేశ్ మాట్లాడుతూ వివేకానంద అంటేనే యువతకు ఆదర్శమని,ఒక మోడల్ అని,అందరు యువకులు వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.భారతదేశాన్ని ప్రేమించి,భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద అని, అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టారని,ఎంతో మంది అతనికి శిష్యులయ్యారన్నారు.ఈ జయంతి సందర్భంగా కాబోయే యువతరమైన విద్యార్థులు ఒక సంకల్పం తీసుకోవాలన్నారు. వారు తీసుకునే సంకల్పం ఒక గొప్ప లక్ష్యంగా ఉండాలని,ఆ లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకూడదన్నారు.అపజయాలు ఎన్నొచ్చినా విజయం సాధించేవరకు విశ్రమించకూడదని...ఇదే వివేకానంద జాతికి ఇచ్చిన సందేశం అన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్య,విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు బొమ్మకంటి బాలరాజు,ఎన్ సి సి కాడెట్లు మయూరి,అంకిత,నిఖిత,వైష్ణవి,రచన,శ్రీరామ్,వినయ్,భారత్,వెంకటేశ్వర్లు,మనోహర్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.




# స్వామి వివేకనందుడి ఆశయాలను కొనసాగించాలి

**- సంస్థాన్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు**

**- వివేకానంద యువ కేంద్రం అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా వివేకనంద జయంతి వేడుకల**

సంస్థాన్ నారాయణపురం,జనవరి12,(నిజం చెపుతాం):స్వామి వివేకానందుడి ఆశయాలు కొనసాగించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివేకానంద యువ కేంద్ర అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్ అన్నారు.నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద యువ కేంద్ర అధ్యక్షుడు రాపర్తి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వివేకానందుడి ఆశయ సాధనకు వారి యొక్క స్ఫూర్తి ప్రతి ఒక్క యువకునికి మార్గదర్శకం కావాలని ప్రస్తుతం సమాజంలో యువకులు మద్యానికి జూదానికి బానిసలుగా మారుతున్నారని చెడు వ్యసనాలకు దూరంగా ఉండి స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,దోనూరు వీరా రెడ్డి,వాయిల పెల్లి మాజీ సర్పంచ్,బచ్చనగోని దేవేందర్ యాదవ్,సర్వేల్ మాజీ సర్పంచ్,భాస్కర్ నరసింహా గౌడ్,బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,మందుగుల్ల బాలకృష్ణ,మాజీ సర్పంచ్,కొండ్రెడ్డి నరసింహ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రా రెడ్డి,టిఆర్ఎస్ జిల్లా నాయకులు,పాశం కృష్ణ యాదవ్,తెలంగాణ బిక్షం, పేర రమేష్ ,సిపిఐ గ్రామ కార్యదర్శి చిలువేరు అంజయ్య,స్ఫూర్తి కళాశాల కరెస్పాండెంట్ రాపర్తి సురేష్ గౌడ్,వివేకనంద యువ కేంద్ర,సీనియర్ వివేకానంద యువ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు,సురపల్లి వెంకటేశం,గొల్లూరి యాదగిరి, సీనియర్ సభ్యులు సభ్యులు,రాసల్ల యాదయ్య సాగర్,వంగరి రఘు,బాకారం నాగరాజు,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,సురపల్లి శివాజీ, సూరపల్లి జవహర్,బీజేవైఎం మండల శాఖ అధ్యక్షులు,పత్రికా విలేఖరి సింగం కృష్ణ,ఉప్మాగుల గిరి గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు,జక్కర్తి బిక్షపతి,కుడాల మహేందర్ రెడ్డి,కట్కూరి వెంకటేష్ గౌడ్, చిలువేరువెంకటేశం,వీరమల్ల ఆంజనేయులు గౌడ్,గూడూరు మంజునాథ్ రెడ్డి,గునిగంటి రాజు గౌడ్,బద్దుల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.



# తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ధనవత్ శంకర్ నాయక్..

తుర్కపల్లి, జనవరి 12(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ధర్మారం గ్రామానికి చెందిన ధనవత్ శంకర్ నాయక్ ని రాష్ట్ర అర్ %డ%బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య,డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి మండల అధ్యక్షులుగా నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించినా వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ,ప్రభుత్వ పతాకాలను ప్రజలోకి తీసుకెళ్లి స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని,పార్టీ బలోపేతం కి కృషి చేస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటాను అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చేర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్,జిల్లా ఓబీసీ కో ఆర్డినేటర్ దేవుప్పల ఐలయ్య ,ఎగ్జిక్యూటివ్ మెంబెర్ డోంకేనా వెంకటేష్,మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్,ధనావత్ మోహన్ బాబు నాయక్,మాజీ సర్పంచ్ బానోత్ బాబు నాయక్,జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఎడ్ల శేఖర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు రాజారామ్ నాయక్,సుదర్శన్ గౌడ్,సీనియర్ నాయకులు ఎలాగల వెంకటేష్,అయినాలా మహేందర్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్,ఎస్సి సెల్ అధ్యక్షులు సోన్నాయిల రఘు,మైనారిటీ సెల్ అధ్యక్షులు అసద్ బేగ్,మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్ ఆలేరు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బానోత్ వినోద్ నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు రమేష్,నాయకులు కూరెళ్ల రాజాలు గౌడ్,గుగులోత్ దూప్ సింగ్ నాయక్,సురేందర్ నాయక్, జిట్ట కిషన్, చాడ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ పార్టీ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం వేడుకలు..

**- స్వామి వివేకనంద విగ్రహానికి పూలమాల వేసిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 12(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకనంద విగ్రహానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ...స్వామి వివేకానంద 162 జయంతి,జాతీయ యువజన దినోత్సవం శుభాకాంక్షలు స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం యువత జాతీయ వాదులుగా మారాలి దేశ అభివృద్ధికి సహకరించాలి ప్రపంచంలో భారత దేశానికి మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద యువత స్వామి వివేకానంద చెప్పిన విధంగానే దేశ భక్తులుగా జాతీయ వాదులుగా మారాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ,జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్లనరసింగరావు, చందుపట్ల వెంకటేశ్వరరావు,ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్,పదరాజు ఉమా శంకర్రావు,జిల్లా నాయకులు నీలం రమేష్,ఆకుతోట రామకృష్ణ,పట్టణ ప్రధాన కార్యదరర్షులు రాళ్లబండి కృష్ణచారి,రత్నపురం శ్రీశైలం,పల్లెపాటి వేణు, కలకొండ రాము,ఎండి మహమ్మద్,మంగు నరసింహా రావు,కానుకుంట్ల రమేష్, తాడూరి బాల శంకర్,కొలిచెలిమా మల్లికార్జున్,కందారి శ్రీధర,నమిళ నందు,రావుల సంతు, చినగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సకల మానవాళికి వివేకానందుని బోధనలు శిరోధార్యము

ఆలేరు జనవరి 12 (నిజం చెపుతాం) యువత వివేకానందుని బాటలో నడవాలని విద్యావేత్త ఎస్ఆర్ కెవి ప్రధానాచార్య బండిరాజుల శంకర్ అన్నారు.వివేకానంద జయంతిని పురస్కరించుకొని వివేకానంద కూడలిలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు,యువకులు తమ శక్తిని మరచిపోయి,బలహీనపడి నిర్వీర్యమౌతున్నారని,పిరికితనమును వీడి



ధైర్యంతో ముందుకేగాలని బోధించిన వివేకానందుని మాటలను మరచిపోవద్దని గుర్తు చేసారు.విదేశీ భావజాలానికి బానిసలై దేశభక్తిని,స్వాభిమానాన్ని వదలుకోవద్దన్న వివేకానందుని బోధనలు మనకు శిరోధార్యమని శంకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు చిరిగె శ్రీనివాస్,కటకం నాందేవ్,గంగేశ్,సృజన్, కామటికారి కృష్ణ,నరేందర్,అనిల్,పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్,ఆచార్యులు జూకంటి సిద్ధులు,నారగోని భీమేశ్,బొడ్డు రమేశ్,గుగ్గిళ్ళ జయమ్మ,మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి,కాయితి అన్నపూర్ణ,అంబాల ప్రసన్నలక్ష్మి,అప్పాల స్వరూప,మైలబోయిన పావని,ఆత్మకూరి దీపిక,యెనగందుల కవిత,యానాల సరస్వతి,వంగపల్లి శ్వేత,పిడిశెట్టి బి.వాణి,ఎం.కృష్ణవంశీ,వేముల భవాని,హేమలత,మౌనిక,విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంక్రాంతి బాడ్మింటన్ టోర్నమెంట్



మిర్యాలగూడ, జనవరి 12(నిజం చెపుతాం న్యూస్ ) నేతాజీ బ్యాడ్మింటన్ క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాల సందర్భంగా రాఘవేంద్ర కాలనీలో బాడ్మింటన్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో విజేతలుగా పి. కాశి యాదవ్, బి. పుల్లయ్య నిలవగా, రన్నర్లుగా బి. సైదులు యాదవ్, శ్రీకాంత్ నిలిచారు.విజేతలకు బహుమతులు అందజేయడానికి రాఘవేంద్ర కాలనీ ప్రముఖులు గాదే అనిమిరెడ్డి, ఎల్ఐసీ ఆఫీసర్ బద్రునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మద్దినేని వెంకట్ మాట్లాడుతూ, “క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. గత నాలుగు సంవత్సరాలుగా క్లబ్ సభ్యుల ఐక్యమత్యంతో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పగిళ్ల సైదులు, రంగారెడ్డి, దారం నాగరాజు, బొడ్డు బంగారు, లింగారెడ్డి, విజయ్, ఎస్. వెంకన్నలు పాల్గొన్నారు. టోర్నమెంట్‌కు ఎంపైరింగ్ బాధ్యతలను పీడి. సావిత్రి నిర్వహించారు.

# బీసీ బిడ్డ ఎంఎల్‌ఏ అయితే ఓర్వలేక పోతున్న భార్య భర్తలు

## -ఆలేరు ఏంఎల్‌ఏ బీర్ల ఐలయ్య పై లేని పోనీ అరోపణలు చేస్తున్న గొంగడి సునీతా మహేందర్ రెడ్డిలకు తగిన గుణపాఠంచెపుతాం........ లింగంగౌడ్



మిర్యాలగూడ జనవరి 12 (నిజం చెపుతాం న్యూస్)ఒక బలహీన వర్గాలకు చెందిన బిడ్డ ఏంఎల్‌ఏ అయితే ఓర్వలేక భార్య భర్తలు విశం చిమ్ముతున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతు ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గొంగడి సునీత మహేందర్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.రాజకీయంగా ఎదుర్కోలేక బురద జల్లాలని చూస్తున్నారన్నారు.నీతికి నిజాయితీకి మారుపేరైనా బీర్ల అయిలయ్యపై భూ దందాలు అని లేని పోనీ అరోపణలు చేస్తున్నారు ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని లేకపోతే తగిన బుద్ధి చెపుతామని హెచ్చరిస్తున్నా.బడుగు బలహీనవర్గాల నాయకుడైన మా ఎమ్మెల్యేని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక ఇలాంటి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు.

# చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో స్వామి వివేకానంద జయంతోత్సవాలు



చౌటుప్పల్,జనవరి 12(నిజం చెపుతాం): చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పద్మశాలి యువజన సంఘం భవనంలో స్వామి వివేకానంద జయంతోత్సవాలను చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. యువజన సంఘం అధ్యక్షులు వినయ్ కుమార్ అధ్యక్షత వహించారు.ప్రధాన కార్యదర్శి బత్తుల యశ్వంత్ స్వాగతం ఉపన్యాసం చేశారు.ఈ సందర్భంగామున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ చికాగో నగరంలో 1893 సెప్టెంబర్ 11వ తేదీన జరిగిన విశ్వ మత మహాసభల్లో స్వామీజీ మాట్లాడి భారతదేశ గొప్పతనాన్ని, సంస్కృతిని సంప్రదాయాన్ని విశ్వవ్యాప్తంగా పరిచయం చేశారన్నారు.నేటి యువతకు స్వామి వివేకానంద గొప్ప మార్గదర్శకులని,వారు అందించిన సందేశానుసారం నడుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం స్వామి వివేకానంద సార్ధశతి జయంతోత్సవ అధ్యక్షులు బడుగు శ్రీరాములు,గోలి శ్రీను శివ భక్త మార్కండేయ దేవస్థాన కమిటీ అధ్యక్షులు గోశిక నరసింహ,దేవస్థానం ధర్మకర్త గుర్రం పాండురంగ దుర్గా ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు గోషిక బాలరాజు,బడుగు జయప్రకాష్,బాల నరసింహ,గోశిక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి



మాడుగుల పల్లి మండలం జనవరి 12 (నిజం చెప్తాం) మాడుగుల పల్లి మండలంలో ఆగా మోత్కూర్ గ్రామపంచాయతీ ట్రాక్టర్ చిన్న గూడెం వద్ద వాటర్ తీసుకొస్తూ ఉండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది డ్రైవరు గంజి పాపయ్య అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు అక్కడికి వెళ్లి జెసిబి సాయంతో ట్రాక్టర్లు బయటికి తీశారు పాపయ్య కు భార్య ఇద్దరు పిల్లలు దుఃఖంతో కన్నీరు అయినారు ఇంటి యజమాని లేకపోవడంతో కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకున్నారు

# బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన మహా ధర్నను అడ్డుకున్న పోలీసులు..

## - పట్టణ మరియు మండల ప్రాంతాల్లో బిఆర్ఎస్ నాయకులను - అక్రమ అరెస్ట్ చేసిన పోలీసులు
## - ప్రశ్నిస్తే పార్టీ కార్యాలయం పై దాడుల...?
## - అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులని ఆపలేరు..
## - మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 12(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని శనివారం రోజు సాయంత్రం కాంగ్రెస్ యువజన నాయకులు దాడి చేసి ధ్వంసం చేయడాన్ని నిరసిస్తు.. ఆదివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక వినాయక చౌరస్తా వద్ద బిఆర్ఎస్ తలపెట్టిన మహాధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుండే పోలీసులు భువనగిరి నలువైపులా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. భువనగిరికి వచ్చే దారుల వద్ద



పోలీసులు పహారా ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని పరిశీలించి పంపించారు. బిఆర్ఎస్ నేతలు పోలీసుల కన్నుగప్పి వినాయక చౌరస్తా వద్దకు చేరుకోవడానికి ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డగించి అరెస్టు చేశారు. భువనగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నల్ల కండువాలతో ధర్నా చేయడానికి వస్తుండగా ఆయనను అడ్డుకోగా పోలీసులకు బిఆర్ఎస్ నాయకులకు వాగ్వాదం పెరిగి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అరెస్ట్ చేసి బీబీనగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



చింతల వెంకటేశ్వర్ రెడ్డిని అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ చైర్మన్ కొలుపుల అమరేందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ యూత్ నాయకులు పెంట నితీష్,నాగారం సూరజ్,భువనగిరి నియోజక వర్గం మండల పట్టణ ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు బయటికి రాకుండా హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది.

# మాతృ సేవ సమితి కమిటీ ఆధ్వర్యంలో 50కేజీల బియ్యం అందజేత..



మోటకొండూరు: జనవరి 12(నిజం చెపుతాం) మోటకొండూరు మండల పరిధిలోని చాడ గ్రామంలో గంధమల్ల లక్ష్మి ఇటివల అనారోగ్యంతో బాధపడుతు మరణించారు. ఇట్టి విషయం తెలిసిన మాతృ సేవ సమితి కమిటీ సభ్యులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ...మాతృ సేవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజు 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.మాతృ సేవ సమితి సభ్యులు గుర్రాల రమేష్,ఏలూరు అశోక్,యాట రామచందర్,వెంకటేష్ పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, సొప్పరి సైదులు,రావుల పల్లి సతీష్,కొత్తోజు రవి, మహుమద్ యూనిస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్నం సాయిలు,దాసు,రాజు, అనిల్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజంచెపుతాం అనతి కాలంలో నే విశేష ఆదరణ పొందిన దినపత్రిక...ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట ,జనవరి12(నిజంచెపుతాం) నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ నిజంచెపుతాం దినపత్రిక అనతి కాలంలోనే విశేష పాఠకుల ఆదరణ పొందిందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజంచెపుతాం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల మాట్లాడుతూ నిజంచెపుతాం క్యాలెండర్ ను ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు.నిజంచెపుతాం దినపత్రిక పాఠకుల,ప్రకటన కర్తల, మన్ననలు పొందుతూ పత్రికా రంగంలో సంచనాలు సృష్టిస్తుందన్నారు. పత్రిక యాజమాన్యానికి,విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో మీస వెంకటేశం,యాదాద్రి జిల్లా బ్యూరో గట్టి



కొప్పుల శ్రీనివాస్,ఆలేరు విలేఖరి గంగాధరి శ్రావణ్,తుర్కపల్లి విలేఖ రి కొండం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించాలి



## - ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం

ఆలేరు జనవరి 12 (నిజం చెపుతాం)గ్రామీణ స్థాయిలో క్రీడలు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం రోజు ఆలేరు పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీ.వై.ఎఫ్.వై) ఆలేరు పట్టణ కమిటీల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా యువతకు వాలీబాల్ క్రీడోత్సవాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు తో కలిసి వాలీ బాల్ క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం ,సోషలిజం లక్ష్యాలు కలిగి ఉండి, కేవలం పోరాటాలే కాకుండా విద్యార్థి యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను,వారి నైపుణ్యాలను వెతికి తీయడం కోసం ప్రతి సంవత్సరం క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఒలంపిక్స్ పథకాలలో మన దేశం పతకాలు సాధించలేక పోవడానికి కారణం దేశ యువతలో శక్తి లేక కాదని ప్రభుత్వాల ప్రోత్సాహం ,బాధ్యత లేక అని విమర్శించారు.గత 2024 లో పారిస్ లో జరిగిన ఒలంపిక్స్ లో మన దేశం తరుపున ఒలింపిక్స్ లో ఒక్క బంగారు పతకం గెలవలేకపోయామని సిల్వర్ 1,బ్రోనజ్ 5 పతకాలతో పరిమితం అయ్యామని మన కన్న రెండు సంవత్సరాల తర్వాత స్వాతంత్ర్యం పొందిన చైనా 40 బంగారు పతకాలతో మొత్తం 91 పతకాలతో ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచిందని తెలియజేశారు.కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో క్రీడలకు ప్రాధాన్యత నివ్వడంలో పూర్తిగా విఫలం అవుతున్నదని తెలియజేశారు.ప్రభుత్వాల విధానాలను కూడా యువత ప్రశ్నించాలని సూచించారు.అనేక మంది మట్టిలో మాణిక్యాలు గ్రామలాలలో,చిన్న చిన్న బస్తీలలో దాగి ఉన్నారని వారిని ప్రోత్సహించడం కోసం ప్రభుత్వాలు చేయాలేని పనులను ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ ద్వారా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.ఆదివారం నాడు జరిగిన వాలీబాల్ క్రీడల్లో 10 టీంలు పాల్గొనడం జరిగిందని,ఈ వాలీబాల్ పోటీల్లో ఆలేరు పట్టణంలోని ద్వారకానగర్ కు చెందిన టీం మొదటి స్థానంలో శారాజిపేటకు చెందిన టీం రెండో స్థానంలో నిలిచాయని నిర్వాహకులు తెలియజేశారు.వాలీబాల్ పోటీలు నిర్వహించడంలో పూల కమలాకర్ ఎంపైర్ గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు భువనగిరి గణేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్, మాదాని నవీన్ వడ్డేమాన్ విప్లవ్ గాడి పల్లి ప్రశాంత్ మొరిగాడి మౌర్య మొరిగాడి పృద్వి బేతి నాగరాజు రాకేష్ ఎండి అఖిల్ యాసారపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు



మోటకొండూరు: జనవరి 12(నిజం చెపుతాం) మోటకొండూరు మండల పరిధిలోని చాడ గ్రామంలో గంధమల్ల లక్ష్మి ఇటివల అనారోగ్యంతో బాధపడుతు మరణించారు. ఇట్టి విషయం తెలిసిన మాతృ సేవ సమితి కమిటీ సభ్యులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ...మాతృ సేవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజు 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.మాతృ సేవ సమితి సభ్యులు గుర్రాల రమేష్,ఏలూరు అశోక్,యాట రామచందర్,వెంకటేష్ పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, సొప్పరి సైదులు,రావుల పల్లి సతీష్,కొత్తోజు రవి, మహుమద్ యూనిస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్నం సాయిలు,దాసు,రాజు, అనిల్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం



తుర్కపల్లి, జనవరి 12(నిజం చెపుతాం) : ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా మండలంలోని బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చెసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. అరెస్టు అయిన వారిలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, మాజీ సర్పంచులు నాంసాని సత్యనారాయణ, ఇమ్మడి మల్లప్ప, సురేష్ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్, నాయకులు భూక్య రవీందర్ నాయక్, మేకల బాలకృష్ణ, భాస్కర్ నాయక్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తుర్కపల్లి, జనవరి 12(నిజం చెపుతాం) : మండలలోని దత్తయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006 -2007 సంవత్సరంలో చదివిన 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం తాము చదువుకున్న పాఠశాల లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల నాటి, ప్రస్తుత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ప్రస్తుతం స్థిరపడిన పరిస్థులను తెలుపుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన దైద రవీందర్



నకిరేకల్,జనవరి 12,( నిజం చెప్తాం నకరేకల్ ): ఆదివారం రోజు రోడ్లు భవనాలు%డ% సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని మర్యాదపూర్వకంగా కలిసి,శాలువా కప్పి సన్మానించి, పుష్పగుచ్చం అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ మరియు నల్లగొండ జిల్లా డిసిఎమ్ సి చైర్మన్ బొళ్ళ వెంకటరెడ్డి.మంత్రిని సన్మానించిన వారిలో ఎల్లారెడ్డిగూడెం మాజీ ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి,నరేందర్,స్వామి,యాదయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఇందిరమ్మ రాజ్యం కాదు.గుండాగిరి రాజ్యమని రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు**



ఇల్లంతకుంట జనవరి 12(నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక పక్కా రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని దేశంలో ప్రజలకు, ప్రతిపక్ష నాయకులకు రక్షణ లేకుండా పోతుందని మాట్లాడుతుంటే, తెలంగాణ లో మాత్రం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం, పార్టీ కార్యాలయంపై దాడులు చేయడం సరికాదన్నారు. గత 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడైనా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలపై దాడులు చేసిన ఆనవాళ్లు ఉన్నాయా అని ప్రశ్నించారు.తాము పదేళ్ళలో ఏ ఒక్క రోజు కూడా కాంగ్రెస్ నాయకులపై,కాంగ్రెస్ పార్టీ ఆఫీసులపై దాడులు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ నాయకులకు దమ్ము ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలని నెరవేర్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కూనబోయిన రఘు,సావనపెల్లి అనిల్, మెరుగు రాజు, స్వామి యాదవ్ పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 162 వ జయంతి ఘనంగా నిర్వహించారు



ఇల్లంతకుంట జనవరి12(నిజం చెపుతాం) స్వామి వివేకానంద సేవా సమితి ఇల్లంతకుంట మండల అధ్యక్షులు మామిడి పర్శరాం ఆధ్వర్యంలో 162వ జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద చూపిన ఆదర్శ ధర్మ విధానాలు, ఆదర్శ భావాలతో సన్మార్గంలో యువత ప్రయాణించాలని, దేశభక్తి, దైవభక్తి అలవర్చుకోవాలని ప్రపంచానికి సోదర భావాన్ని చూపించి హిందుత్వం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన దేశభక్తి కలిగిన హైందవ సన్యాసి స్వామి వివేకానంద అని అన్నారు యువత మత్తు పదార్థాలకు, ఇతర దురలవాట్లకు దూరంగా ఉండాలని ప్రపంచాన్ని ఏకం చేయగల శక్తివంతమైన యువత భారతదేశంలోనే ఉందని ప్రపంచంలో అంతటికి భారతదేశం ఒక పూజ గది వంటిదని మన భారతమాతని ప్రతి ఒక్కరు తల్లిగా భావించాలని స్వామి వివేకానంద సూచించారు అని పలువురు వక్తులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగన్ మోహన్ రావు, నార్ల రామకిషన్, ఒగ్గు నర్సయ్య, బాలరాజు,అంజన్న, మహేష్, ఏం రాజు, ఏగుర్ల శ్రీనివాస్, కాసుపాక కిషన్, బొల్లం ధనంజయ్ ,భూమళ్ళ అనిల్, శ్రీను, సంతోష్ , వినయ్, కార్తీక్ వివిధ.పార్టీ.నాయకులు,పాల్గొన్నారు.

# రేవల్లి మండల భాజపా నూతన అధ్యక్షునిగా బాలు నాయక్



రేవల్లి మండల రిపోర్టర్ 12 నిజం చెపుతాం రేవల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుని గా కేశంపేట తాండ ఎస్ బాలు నాయక్ ను నియమించారు. జిల్లా అధ్యక్షులు నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి మరియు కోర్ కమిటీ సభ్యులు పెద్దలకి సీనియర్ నాయకులు శ్రీమనీ వర్ధన్ సాగర్ మాజీ మండల అధ్యక్షుడు అజయ్ గౌడు జిల్లా నాయకుడు తిరుపతి నాయక్ మరియు మండల సీనియర్ నాయకులు అందరికీ నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు అలాగే నాపై నమ్మకానికి పార్టీ సిద్ధాంతలను కట్టుబడి ఉంటానని అలాగే కేంద్ర పథకాలను ఇంటింటికి చేర్చే బాధ్యత నాపై ఉందని రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు చేస్తానని తెలియజేస్తూ మరొక మారు నూతనంగా మండల అధ్యక్షులుగా అవకాశం ఇచ్చిన జిల్లా కోర్ కమిటీ పెద్దలకి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**- స్వామి వివేకానంద యూత్ ఏదుల**

ఏదుల మండలం రిపోర్టర్ 12 (నిజం చెపుతాం)నేడు అనగా 12/01/2025 జాతీయ యువజన దినోత్సవం, వివేకానంద జయంతిసందర్భంగా ఏదుల గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా వనపర్తి సిఐ యం,కృష్ణ పాల్గొన్నారు. మరియు ఉమ్మడి మండలాల అధ్యక్షులు సత్యశ్రీలా రెడ్డి, పాల్గొన్నారు. ఏదుల గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిజం చెపుతాం క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి





**- నిజం చెపుతాం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో బంకల రవి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 12 (నిజం చెపుతాం)నేడు వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు, నిజం చెపుతాం తెలుగు దినపత్రిక ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో బంకల రవీందర్ ఆధ్వర్యంలో, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి సమక్షంలో నిజం చెపుతాం దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి.నిజం చెప్తాం తెలుగు దినపత్రిక వనపర్తి నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు వార్తలు సేకరించి ప్రజలకు అందుబాటులో ఉంటుంది నిజం తెలుగు దినపత్రిక.అలాగే ప్రశంసలు పొందుతుందని ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు. ఇలాంటి ప్రశంసలు మన పేపర్ కు దక్కడం ఎంతో సంతోషం.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన నిజం చెబుతాం రిపోర్టర్లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, శంకర్ ప్రసాద్, వివిధ హెూదాలో ఉన్న రాజకీయ నాయకులు, కొమ్ము వెంకటేశ్,బి.ప్రతాప్ రెడ్డి,కేశవులు,ఎండి కాజా,శ్రీనివాసులు, శేఖర్,శ్రీను, రవి, యాదగిరి, మతిన్, సిద్ధిక్, కిషన్, పాల్గొన్నారు.

# సమాజానికి యువత మార్గదర్శకులవ్వాలి...

**- వివేకానందుడి ఆశయాలను సాధించుకోవాలి**

**- ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 12 (నిజం చెపుతాం వివేకానందుడి ఆశయ సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని స్వామి వివేకనందుడు ఆశించిన ఆశయాలను యువత సాధించేందుకు పాటుపడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి పేర్కొన్నారు.స్వామి వివేకానందుడి 162 వ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా యువజన దినోత్సవాన్ని జరుపుకుంటామని యువత సన్మార్గంలో ఉంటే దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని సూచించిన వివేకానందుడి ఆశయ సాధన కోసం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువకులందరూ పాటుపడాలని ఆయన సూచించారు.ప్రపంచమే హర్షించదగ్గ మేధావి వివేకానందుడని ఆయన జయంతి మనందరికీ పండగ దినోత్సవమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వివేకానంద జయంతి సందర్భంగా వనపర్తి మండలం చీమన గుంట పల్లి లో ఎమ్మెల్యే మెగా రెడ్డి గారు వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పామిరెడ్డి పల్లి లోను ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానందుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి డెలిగేట్,టెలికం సభ్యులు శంకర్ ప్రసాద్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి, కౌన్సిలర్లు చీర్ల సత్యం, వెంకటేష్,విభూది నారాయణ నక్క రాములు,బి కృష్ణ ఆయా మండలాల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విద్యార్థులకు చిన్ననాటి నుంచే క్రీడలపై అవగాహన కల్పించాలి

**- వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 12 (నిజం చెపుతాం)రాష్ట్రస్థాయి చెస్ పోటీలు, ఫుట్ బాల్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి.యువజన క్రీడోత్సవాల సందర్భంగా, చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో, ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన చెస్ రాష్ట్రస్థాయి పోటీలను, ఫుట్ బాల్ పోటీలను వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండే చదువుతోపాటు క్రీడల్లోనూ తర్ఫీదు ఇవ్వాలని క్రీడల వలన దేహదారుడెం సమకూరడంతో పాటు మానసికోలాసం లభిస్తోందని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించిందని ప్రతి నియోజకవర్గ మండల స్థాయిలలోనూ క్రీడా మైదానాలను అందుకు కావలసిన సామాగ్రిని పూర్తిస్థాయిలో అందించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను ఆయన అభినందించారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్,, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి, కౌన్సిలర్లు చీర్ల సత్యం, వెంకటేష్,విభూది నారాయణ నక్క రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రపంచ యువతను చైతన్యపర్చిన సహనశీలి స్వామి వివేకానంద

**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 12 (నిజం చెపుతాం) స్వామీ వివేకానంద 162వ జయంతి సందర్భంగా స్థానిక వివేకానంద చౌరస్తాలో స్వామి వారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస బోధనలతో పరిపూర్ణ విశ్వాసంతో సమాజములో ఉన్న రుగ్మతలను మూఢ నమ్మకాలు దూరం చేసి యువతలో ఆత్మస్థయిర్యం కలిగించే ప్రసంగాలు చేసిన మహనీయుడు వివేకానంద అని కొనియాడారు.విపరీతమైన కోరికలు ఆశలు కలిగిన వారికే దుఃఖం వస్తుందని దుఃఖం లేని సమాజం



అంటే స్వార్థం లేని సమాజాని నిర్మించడమే లక్ష్యంగా వివేకానందులు వర్తన,పరివర్తన దిశగా సమాజాని నిడిపాడని కొనియాడారు.నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్,పి.రమేష్ గౌడ్,గంధం.పరంజ్యోతి, బండారు.కృష్ణ, నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి, ఉంగ్లం.తిరుమల్,జాత్రు నాయక్, డాక్టర్.డ్యానియల్,స్టార్.రహీమ్,సూర్యవంశపు.గిరి,చిట్యాల.రాము, జోహెబ్ హుస్సేన్,హేమంత ముదిరాజ్, గాలిగల్ల [illegible] సురేష్,నాగరాజు,శివ,లక్ష్మణ్,అఖిలేందర్,ముని తదితరులు ఉన్నారు.

# సంక్రాంతి సంబరాలలో ముగ్గుల పోటీలు...

**- ముఖ్య అతిథిగా సింగిరెడ్డి వాసంతి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 12 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలోని వల్లబ్ నగర్ శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో జరిగిన ముగ్గుల పోటీలలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి శ్రీమతి వాసంతి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు మరియు సంక్రాంతి సందర్భంగా స్థానిక కౌన్సిలర్ ఉంగ్లం అలేఖ్య తిరుమల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో 29 మంది మహిళలు పాల్గొని అంగరంగ వైభవంగా ముగ్గులు వేయడం జరిగింది ఇట్టి ముగ్గులను మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సుధారాణి శ్రీమతి జె.శ్రీదేవి డాక్టర్ శ్రీమతి దివ్య తేజ న్యాయ నిర్ణయితలుగా విచ్చేసి ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలను నిర్ణయించడం జరిగింది విజయ్ ప్రథమ విజేత అప్పరాల నిఖిత కు 5000రూ నగదు బహుమతి ద్వితీయ విజేత శ్రీమతి మల్లేశ్వరి కి 3000రూ నగదు బహుమతి తృతీయ విజేత కలకొండ మిత్ర కు ప్రత్యేక బహుమతి మరియు ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ముఖ్య అతిధులు శ్రీమతి సింగిరెడ్డి వాసంతి గారు ఆలయ ధర్మకర్త శ్రీ అయ్యలూరి రఘునాథ ఆచార్యుల చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీమతి జ్యోషి సంధ్య గోపాల శర్మ శ్రీ అంగడి నరేందర్ ఐటీసీ డీలర్ మధుసూదన్ రెడ్డి శ్రీవారి భోజనశాల శ్రీమతి మానస గంగాధర్ సహకరించారు కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మాజీ మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ సీనియర్ నాయకులు నీల స్వామి వేణు రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ ఎం మాధవరావుపల్లి సునీల్ వాల్మీకి విద్యార్థి సంఘం నాయకులు హేమంత్ ముదిరాజ్ విచ్చేశారు



కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కడం శేఖర్ దండు శీను యాది వార్డు మహిళా అధ్యక్షురాలు దండు సుజాత వెంకటేశ్వర స్వామి భక్త బృందం యువకులు వికాస తరంగిణి సభ్యులు అంగన్వాడీ కార్యకర్త శ్రీమతి పద్మ దండు చిత్ర రెండు శ్రీనివాసులు దండు యాది జానకి రాముడు తదితరులు పాల్గొన్నారు

## సంతు సేవాలాల్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన రావుల

**- మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 12 (నిజం చెపుతాం)వనపర్తి నియోజకవర్గం, మండలం, క్రిష్ణగిరి గ్రామంలో సంత్ సేవాలాల్ యూత్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాజీ పార్లమెంట్ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి,సంక్రాంతి పండుగ సందర్భంగా కిష్టగిరి గ్రామములో సంత్ సేవాలాల్ క్రికెట్ పోటీలను రావుల చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించి బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఓటమి గెలుపులు సమానంగా స్వీకరించి గెలుపు కొరకు కృషి చేయాలని అన్నారు. క్రీడల వల్ల ఐక్యత,మానసిక ప్రశాంతత,ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు.క్రీడాకారులకు ప్రోత్సాహ బహుమతులు ప్రకటించి ఉత్సాహ పరిచారు.అనంతరం నూతనంగా ఉద్యోగాలు పొందిన శంకర్ నాయక్,మోహన్ నాయక్ లను సన్మానించారు.రావుల చంద్రశేఖరరెడ్డి వెంట నందిమల్ల అశోక్, మాజీ జడ్పీ టి.సి. సభ్యులు ధర్మా నాయక్,కృష్ణా నాయక్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలి

**- గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 12 (నిజం చెపుతాం)వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వనపర్తి మండల ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో గంధం గట్టయ్య మాదిగ మాట్లాడుతూ....ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ శాస్త్రీయ పద్ధతిలో అమలు చేయాలని వర్గీకరణ సాధనకై వనపర్తి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఏకమై ఎస్సి రిజర్వేషన్లను సాధించే లక్ష్యంగా మందకృష్ణ మాదిగ పిలుపులో భాగమై ఫిబ్రవరి 7న గ్రామాలలో ఉన్న మాదిగలు ఇండ్లకు తాళం పెట్టి కుటుంబ సభ్యులతో పాటుగా వెయ్యి గొంతులు లక్ష డప్పులు సభకు పెద్ద ఎత్తున బయలుదేరెందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు గత ఏడాది ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయకుండా కమిషన్లు కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ ఏడాది కాలంలో యాభై వేల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేసి మాదిగలకు ఉప కులాలకు తీరని అన్యాయం చేశారని అందులో భాగంగానే ఫిబ్రవరి 7 ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు డెడ్లైన్ గా ప్రకటించి వెయ్యి గొంతులు లక్ష డప్పులు ప్రదర్శనతో మాదిగల యొక్క సత్తా ప్రభుత్వానికి చూపడం కోసం గ్రామాలు కదులుతున్నాయని సమాజంలో ఉన్న అన్ని వర్గాలు కుల సంఘాలు విద్యార్థి సంఘాలు రాజకీయ పార్టీలు కవులు కళాకారులు మేధావులు అన్ని వర్గాల సంఘాల నాయకులు పూర్తి మద్దతు ప్రకటించి వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమం విజయవంతం కోసం మందకృష్ణ మాదిగ తో కలిసి ప్రయాణిస్తున్నారని ఇప్పటికైనా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేసి మాదిగల యొక్క మనస్సు గెలుచుకోవాలని లేనిపక్షంలో మాదిగలు ప్రభుత్వానికి చావు డప్పు మోగిస్తారని హెచ్చరించారు.ఈ యొక్క కార్యక్రమంలో కర్ణకార్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మంద రాములు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ గజ్జల గోవర్ధన్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద పరశురాం మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము బాలయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ చిమనగుంటపల్లి గ్రామ కృష్ణ మాదిగ రాజు మాదిగ మధు మాదిగ తిరుపతి మాదిగ గౌరగాళ్ల రమేష్ మాదిగ మంద విజయ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మెంటేపల్లి గ్రామ ఆధ్యక్షులు చిన్న పాగ శివకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ పెద్దగుడెం గ్రామ అధ్యక్షుడు గుద్దేటి బాలస్వామి మాదిగ




ఎమ్మార్పీఎస్ రాజనగరం అధ్యక్షుడు మంద యాదగిరి మాదిగ భరత్ మాదిగ గౌరగళ్ల రమేష్ మాదిగ మంద రాములు మాదిగ ఎమ్మార్పీఎస్ కడుకుంట్ల గ్రామ ఆధ్యక్షుడు గోవిందు మాదిగ పెద్దగూడెం గ్రామ ఎమ్మార్పీఎస్ కోశాదికారి చిట్యాల తిరుపతి మాదిగ ఎమ్మార్పీఎస్ సభ్యులు చిట్యాల గ్రామం కురుమయ్య మాదిగ సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 12 (నిజం చెపుతాం గ్రామీణ స్థాయిలో ఆడే క్రీడలే బంగారు భవిష్యత్తుకు మార్గాలు అవుతాయని విద్యార్థులు చదువుతూ పాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.ఆదివారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించిందని గతంలో ఎన్నడూ లేని విధంగా యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలను చేపడుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యా, వైద్యం, వ్యవసాయం, నీటిపారుదల లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి త్వరితగతిన నిరుపేదలకు ప్రభుత్వ ఫలాలను అందించేందుకు కృషి చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాలలోని పెద్దలు సహకరించి ఏకగ్రీవ గ్రామాలను ఎన్నుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారికి ఆదిత్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, పెద్దమందడి మాజీ ఎంపీపీ మన్యపు రెడ్డి, రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసిలు సోలిపురం రవీందర్ రెడ్డి, రమేష్ గౌడ్, వెంకటస్వామి, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, జయంతి అందరూ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ ప్రీమియం లీగ్-2 టోర్నమెంట్ ప్రారంభోత్సవాలు...

వెల్దండ జనవరి 11 నిజం చెపుతాం. వెల్దండ మండలం, పెద్దాపూర్ పరిధిలో నిర్వహించిన పెద్దాపూర్ ప్రీమియం లీక్-2 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, మాజీ ఎంపీటీసీ చక్రవర్తి గౌడ్ విచ్చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. తర్వాత వారు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా, సమాజంలో ఐక్యత స్వభావాన్ని పెంచుతాయన్నారు. గెలుపు, ఓటములు ఆటలో సహజం. కాబట్టి క్రీడాకారులందరూ ఆటలో ఉత్సాహంగా తమ తమ ప్రతిభను ప్రదర్శించాలంటూ క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో కొప్పు ఎర్రయ్య కృష్ణమాచారి, చెన్నోజు ప్రసాద్,పసుపుల రాఘవేందర్



గుప్తా,దుగ్గపురం యాదయ్య,పాలాది వెంకటేష్, పోలే రాజేష్ ఆర్గనైజర్ లు షకీల్ బాబా, నెంటమహేష్ కుమార్,శ్రీశైలం,ప్రశాంత్, మహేష్,కిరణ్ క్రీడాకారులు పాల్గొన్నారు.


## స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 12:- ...స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) సందర్భంగా నగరంలోని వివేకానంద పార్క్ నందు గల స్వామి వివేకానంద విగ్రహం వద్ద పుర ప్రముఖులు హాజరై వివేకానందుని పట్ల వారి మార్గనిర్దేశాల పట్ల తమకు ఉన్న అమితమైన గౌరవాన్ని కనపరుస్తూ విగ్రహానికి పూలమాలలు వేసి స్వామి వివేకానందుని 162 వ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పప్పు దుర్గా రమేష్ మాట్లాడుతూ 2004 వ సంవత్సరంలో తమ సమాజ సేవా ప్రస్థానం వివేకానందుని స్ఫూర్తితో మొదలైందని పాశ్చాత్య సాంకేతికతతో మరియు భారత ఆధ్యాత్మిక విలువలతో కూడిన బలమైన సమాజ నిర్మాణం జరగాలని స్వామి వివేకానందుల వారి ఆకాంక్ష అన్నారు. కానీ యువత (అధిక శాతం) దానికి విరుద్ధంగా పాశ్చాత్య సంస్కృతిలో మంచిని వదిలిపెట్టి చెడును మాత్రమే అనుసరిస్తూ భారతదేశ సంస్కృతి ఉనికికి అపాయంగా తయారవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. అలా జరగకుండా ఉండాలంటే నేటి యువతలో వివేకానందుని ఆశయ స్ఫూర్తిని నింపి చైతన్యవంతమైన నవ యువ సమాజ నిర్మాణం కోసం విజ్ఞులైన వారందరూ నడుం బిగించాలన్నారు. ఈ మహా యజ్ఞంలో నేటి యువత అనగా 5వ తరగతి నుండి మొదలై డిగ్రీ చదివే వయసు ఉన్న ప్రతి బాల బాలికలు మరియు యువకులు ముఖ్య భూమికను పోషించవలసిన బాధ్యత ఉందని అది యువత కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు పప్పు దుర్గా రమేష్ , అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 106 గవర్నర్ అల్లై వనం శ్రీనివాసరావు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మాజీ జిల్లా అధ్యక్షులు కె సతీష్, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి సుందరపల్లి గోపాలకృష్ణ, వివేకానంద సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాకినాడ జిల్లా గౌరవ అధ్యక్షులు కె తాతారావు,వివేకానంద సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పీ.వీ సత్యమూర్తి మరియు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

## పెద్దాపూర్ లో ఘనంగా స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు...

వెల్దండ జనవరి 12 నిజం చెప్పుతాం."లెండి మేల్కొనండి గమ్యం చేరే వరకు విశ్రమించవద్దు" అనే పిలుపుతో యావత్ భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా, అమెరికా, ఇంగ్లాండ్ దేశాలలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసములు, వాదనల ద్వారా పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద. యువతకు ఆదర్శమైన స్వామి వివేకానంద 162 వ జయంతి ఉత్సవాలు ఆదివారం నాడు వెల్దండ మండలం, పెద్దాపూర్ గ్రామంలో వివేకానంద ఉత్సవ కమిటీ అధ్యక్షులు వరికుప్పల కొండల్ యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు నెంట మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మాజీ ఎంపిటిసి చక్రవర్తి గౌడ్,



వివేకానంద ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు చెన్నోజు ప్రసాద్, కొప్పు వెంకటేష్, కాగుల సాయి పవర్, గజ్జె శివ, మల్లేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## వెల్టూరులో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**- డీఎస్ మహేష్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 12 (నిజం చెపుతాం)వెల్టూరు గ్రామంలో స్వామి వివేకానంద జయంతి162 నిర్వహించడం జరిగింది. డి ఎస్ మహేష్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశలను ఆశయాలను కొనసాగించాలని ప్రపంచ దేశాలు భారత దేశ సంస్కృతిని వివరించినటువంటి దేశభక్తుడు.యువత ముందుకు పోవాలని. అభివృద్ధిలో అందరము కలిసి ముందుకు పోవాలని, వెల్టూరు గ్రామ యువత కూడా కలిసికట్టుగా ఉండి ముందుకు పోవాలని డిఎస్ మహేష్ అన్నారు.ఎస్ రమేశ్. దిండు శివానంద్,ఆర్ శ్రీనివాస్ రెడ్డి, లింగం.కే తిరుపతయ్య.సి. యాదయ్య. వి బాలస్వామి. దండుఅశోక్ ,మణిగిల్ల,జగత్ రెడ్డి, ప్రేమ్ సాగర్,అడివి అన్న,బుసయ్య మల్లన్న,సత్తన్న, కే,నవీన్. వడ్డే రవి దండుయాది. తెలుగు కురుమన్న, ఖాజాఉసేన్.వెంకటన్న,రాము,దండు బాబు కె. ప్రవీణ్. శివ.వెంకటేష్. ఆటోభాస్కర్ గౌడ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో యువజనోత్సవ వేడుకలు

**- యువతకు ఆదర్శం స్వామి వివేకానంద - డాక్టర్ అడ్డాల..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు ) జనవరి 12:-..స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఎ శాఖ,నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ఉక్కు కండరాలు, ఇనుప నరాలు, వజ్రసంకల్పం ఉన్న యువకులే దేశానికి నిజమైన ఆస్థి అని ప్రభోదించిన గొప్ప యోగి స్వామి వివేకానందుడు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీకళాశాల(స్వయం ప్రతిపత్తి)లో స్వామి వివేకానంద వేడుకలు జరిగాయి.అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఏకాగ్రతకు గొప్ప ఆలోచనా సరళికి వివేకానందుడి జీవితం ఒక మంచి సూచిక అని అన్నారు. ఇతని జన్మదినమైన జనవరి 12 ను జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ స్వామి వివేకానందుని జన్మదిన వేడుకలు జరుపుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత అని, ఆయన సిద్ధాంతాల పట్ల నమ్మకం కలిగి ప్రవర్తించాలని, విద్యార్థులంతా వివేకానందుని సాహిత్యం తప్పక చదవాలని కనీసం ప్రతిరోజు ఒక సూక్తి చదివి ఆకలింపు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ హర్ష మాట్లాడుతూ యువత స్వామి వివేకానందుని యొక్క సూక్తులు, నా భారతం అమర భారతం వంటి పుస్తకాలు చదవాలని, గొప్ప వ్యక్తిత్వం అలవరుచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు " యువతకు స్వామి వివేకానంద సిద్ధాంతాల పునరుద్ధరణ" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి




శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు, ఐ గౌరీ ప్రియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తికి స్వామి వివేకానంద సేవలు స్ఫూర్తిదాయకం



**- కృష్ణమూర్తి సొంత ఖర్చుతో 45 మంది పేదలు, వృద్ధులకు దుప్పట్లు గ్లాసులు పంపిణీ**

పార్వతీపురం, జనవరి 12(నిజం చెపుతాం ప్రతినిధి) :పార్వతిపురం పట్టణ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కె.కృష్ణమూర్తి స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని పలు సహాయ సహకార కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఆయన చేసిన సేవా కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం పట్టణం ఏడవ వార్డు నందమూరి కాలనీలో ఆదివారం ఉదయం 45 మంది పేదలు, వృద్ధులకు తన సొంత ఖర్చుతో కొనుగోలు చేసిన దుప్పట్లు, స్టీల్ గ్లాసులు టిడిపి ఏడవ వార్డు ఇన్చార్జి బలగ మధుసూదనరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూభారతదేశ ఖ్యాతిని, మన సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని, భారతదేశంలోనూ, పాశ్చాత్య దేశాలలోనూ వివేకానంద గురువు రామకృష్ణ పరమహంస పేరు మీదుగా రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి ఎందరో విద్యావంతులను సమాజసేవకు అంకితం చేశారన్నారు. యువతకు స్ఫూర్తిగా, మార్గనిర్దేశకుడిగా నిలిచిన స్వామి వివేకానంద జయంతి (జనవరి 12) పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. మీరంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం కృష్ణమూర్తి చేసిన కార్యక్రమాలను అభినందిస్తూ నేటి ధర్మబాణం పత్రిక సబ్ ఎడిటర్ గడసాన గంగరాజు, టిడిపి ఏడవ వార్డు ఇంచార్జ్ బలగ మధుసూదనరావు, యువత దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# స్వయంభూభోగిగణపతి...

## - భోగిపండుగ రోజున18వ ఆవిర్భావ బ్రహ్మోత్సవం..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 12 :-...కలియుగం 4లక్షల 36 వేల సంవత్సరాలుగా సృష్టి ఆరంభానికి విఘ్నాలు లేకుండా లలితాదేవి ముఖ వర్చస్సు నుండి సింధూర వర్ణంలో ఆవిర్భవించిన విఘ్నేశ్వరుడుత్రిమూర్త్యాత్మకంగా లభించిన వరంగా ప్రతీతి. కలి యుగాంతంలో సత్య యుగానికి దారి తీయించే బాధ్యత ఆయనే వహిస్తారని కాలజ్ఞాన గ్రంథాలు తెలియజేస్తున్నాయి. కలియుగాంతంబున, మంటల్లో వెలిసిన వినాయకుడు వల వలా ఏడ్చేను.. వీధి వీధికి తిరిగి మంత్రాలు చదివేను.. సత్య యుగం అడుగుపెట్టించే నన్న అర్ధసత్యానికి ప్రత్యక్ష నిదర్శనంగా భోగి మంటల్లో వెలిసిన వినాయకుడు ఆరాధకుల నిత్యనీరాజనాలందు కుంటున్నారు. భోగి సందర్భంగా ప్రతి వీధిలోనూ పాతకలప పోగువేసి మంటలు వేస్తారు. కాకినాడ సూర్యారావుపేట దూసర్లపూడివారి వీధిలో 1983నుండి 14ఏళ్ల యువకుడు ఎటువంటి ఆలయం లేకుండా 25ఏళ్లుగా గణపతి ఉత్సవాలు నిర్వహిస్తున్న క్రమం లోనే 2008 సర్వధారి సంవత్సరంలో నిలువెత్తు రావిమాను దుంగను నిలిపి భోగి మంట వేశారు. విభూదిరేఖలు ధరించిన ఓపెద్దాయన తలస్నానం చేసి హోమగుండం జ్వలించిన రీతిగా ఆవునేతి వత్తులతో వెలిగించారు. బాలలు ప్రదిక్షణలు చేసారు. తూర్పు కిరణాలు విఘ్నేశ్వర స్వరూపంగా వెలుస్తున్న రావిమాను దుంగపై ప్రసరించాయి. అప్పటికి ఆ దుంగ విఘ్నేశ్వర స్వరూపం అవుతుంద ని ఎవరికీతెలియదు. ఆ మధ్యాహ్నం బాలలు మంటల్లో నిలిచి వున్న దుంగను కర్రతో కొట్టి వాల్చాలన్న తరుణంలో ఓ వృద్ధసాధువు కనిపించి నాయనలారా ఆమంటల్లో వినాయకుడు వెలిసాడు పాడుచేయకండి వీరి అమ్మ నాన్నలకు చెప్పండని ఆకాశవాణి పలికినట్లుగా చెప్పి వెళ్లిపోవడం పిల్లలు ఆటకు వెళ్లిపోవడం జరిగిపోయింది. ఆ రాత్రి ఆయువకుడు అతని తండ్రికి చెప్పగా.. ఆశ్చర్యం! ఎవరో వ్యక్తి కూర్చుని మంటల్లో వున్నట్టుగా వుంది. ఒళ్లు గగుర్పొడిచి వెంటనే వడి వడిగా డాబా దిగి వచ్చి భోగి మంట వద్దకు రావడం సంభ్రమాశ్చర్యంగా నిలువు తొండంతో శక్తి గణపతి స్పష్టంగా ఉంది. భగభగలాడు తున్న మంటల్లో విఘ్నేశ్వర స్వరూపం కాలిపోతున్నది. అర్ధరాత్రివేళ కాస్తా తెల్లవారిపోయింది. వచ్చిన వారు వచ్చినట్టుగా నిలబడిపోయారు. జాతర జనంగా గణేశ నినాదం మారుమ్రోగింది.

సంక్రాంతి రోజున అన్ని పత్రికల్లో స్టార్ టి.వి. వరకు మంటల్లో వెలిసిన వినాయకుడు గురించి ప్రచారం ప్రసారం వెళ్లిపోయింది. మహిళలు మంటల్లో కాలిపోతున్న వినాయకుడిని చూసి వుండలేకపోయారు. వచ్చిన వినాయకుడిని వదులు కుంటామా!! ఆ మంటల్లో మన బిడ్డే వుంటే ఇలాగే చూస్తూ ఉంటామా అని నినదిస్తున్న నిలదీస్తున్న తరుణంలో గంగా జలాల్లో పసుపు కలిపి తెచ్చిన బిందెలతో కుంభాభిషేకం జరిగిపోయింది. అదే సమయానికి ఓపేద పురోహితుడు తొలి పూజ చేసి హారతులిచ్చారు. భోగి వినాయకుడు పసుపు గణపతిగా నీరాజనాలందుకున్నారు. వెలిసిన వినాయకుడుని ఓ ప్రక్కగా దిమ్మ కట్టి నిలుపుతున్న క్రమంలో కుడిపాదం నుండి మూషిక స్వరూపం బయల్పడింది.. మరింత సంబరంతో భక్తజనుల భోగిగణపతి మహారాజ్‌కి జై నినాదాలు మిన్నంటాయి. మంటల్లో వెలిసిన మూర్తిని పూజించ వచ్చా!! కాలిన కట్టె నుండి వెలుగు చూసిన మూర్తికి పూజలు చేయవచ్చా!! అన్న సందేహాల నడుమ నెలకు ఇంత ఇచ్చి పూజలు చేయించవచ్చు... కాని అది దోషం అయితే అతనికి అతని కుటుంబానికి ఏద్కెనా జరగరానిది జరిగితే బ్రహ్మ హత్యా పాతకం కంటే పెద్ద దోషం అవుతుంది. అందుచేత తానే పూజ చేసి తదుపరి క్రమం గురించి సంకల్పం చేయవచ్చని భావించిన గణపతి ఉత్సవ ప్రారంభకుడు భోగి మంట కర్త అయ్యప్ప స్వామి కొండకు వెళ్లి వచ్చిన క్రమంలో అదే పూజను కొనసాగిస్తూ హుండీ డిబ్బీ విరాళాలు చందాలు రసీదులు పూజా టిక్కెట్లు కలెక్షన్లు జోలికి పోకుండా ఉపాసకునిగా ఆ యువకుని తండ్రి మారారు. అతనికి ఆమె మాతృమూర్తి భర్త ద్వారా లభిస్తున్న ట్రాన్స్ కో పెన్షన్ ఇతర బెనిఫిట్ మొత్తాన్ని స్వయంభూ సేవలకు మొత్తంగా నివేదన చేసారు. మా పసుపు కుంకుమలు నిలుస్తున్నాయని మా కష్టాలు బాధలు చెప్పుకుంటే కడతేరుతున్నాయని విద్య ఉద్యోగం వ్యాపారం శుభంగా వుంటున్నదని చీడ పీడ కీడు ఏమున్నా స్వామిని చూస్తే ప్రశాంతత భోగ భాగ్యం కలుగుతున్నదని పదే పదే హృదయ ఆరాధన చెబుతున్న ఆరాధకుల కల నిజమయ్యింది. డ్రైన్ ప్రక్కన స్వామి మనం ఇంటిలో పడుకుంటున్నామని బాధ చెందుతున్న తరుణంలో ఉపాసకుని తల్లి ఆమె ఇంటి ఈశాన్యంలో శాశ్వత వేదికగా పీఠం నిర్మాణం చేయించారు. ఉపాసకుడు స్వతంత్ర కౌన్సిలర్‌గా 2002లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం నుండి ఉత్తమ సామాజిక వేత్తగా గుర్తింపు పొందారు. ఆ సేవలతో బాటుగా ఆధ్యాత్మిక సేవను కొనసాగిస్తున్నా రు. చెక్క విగ్రహానికి కవచం చేయించాలన్న కుమారుని ఆసక్తి గమనించి అందుకోసం కూడా పూర్తి మొత్తాన్ని ఉపాశకుని తల్లి అందించినా కవచ నిర్మాణం పనులు ప్రారంభం కావడం లేదు. విఘ్నాలకు అధిపతి అయిన వినాయకునికి విఘ్నం ఏమిటి! వినాయకుడు అంటే విఘ్నం కలిగించడం కాదు... విఘ్నాలు లేకుండా చేయడమే గణాధిపతి తత్వం. ఆ మహా గణపతి కలియుగం లోకి వచ్చారు కాబట్టి కలి ఆవహించిన దుష్కర్మ వుంటుంది. దీనిని అధిగమించా లంటే కలియుగ ఆది స్వయంభూ తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహం వుండాలని ఆవాహనం అయిన సత్సంకల్పంతో పీఠం ఉపాసకుడు పీఠం నుండి తిరుమలకు తిరుమల నుండి కాకినాడ పీఠం వరకు గోవింద స్వామితో 2023 వేసవి ఎండల్లో ప్రదిక్షణ పాదయాత్ర పూర్తి చేసి పంచ లోహాల తాపడంతో కాంస్య కవచయజ్ఞ ధారణ పనులు ప్రారంభించడం జరిగింది. వెంటనే పనులు పూర్తయ్యాయి. ఆ ఏడాది చవితి నుండి సంపూర్ణ కవచ ధారణతో భక్తులకు దర్శనం కల్పించారు. టిటిడి శ్రీవారి పాదాలు ప్రతిష్టితమయ్యాయి. ఉపవాసకులతో చతుర్థి మాసోత్సవాలు, ప్రతి శనివారం శ్రీవారి జపయజ్ఞ పారాయణ చేపట్టి 108 వారాలనంతరం తిరుమల బస్ యాత్ర కోల సంబరం భారీ అన్న సమారాధన నిర్వహణతో పరిపూర్ణ ప్రక్రియ కొనసాగిస్తున్నా రు. పీఠంలో పేరు గోత్రా లతో పూజలు చేయడం చేయించడం వుండదు. హుండీ డిబ్బీ వుండవు. చందాలు విరాళాలు సేకరించడం జరగదు. పూజటిక్కెట్లు రుసుములు వసూళ్లు వుండవు. ఉపాసక కుటుంబం చేసే నిర్వహణలో ఎవరు భాగస్వామ్యం అయినా ఆహ్వానిస్తారు. 24 గంటలు పగలు రాత్రి పీఠం తలుపులు ఎప్పుడూ తెరిచే వుంటాయి. కారణం ఆయన స్వయంభూ ఎవరికి ఎప్పుడు ఏ ఆపద వచ్చినా విపత్కర వేళల్లో స్వయంభూ వద్ద హృదయ వేదన తెలుపుకునే అవకాశం కోసం పీఠం తలుపులు ఏ వేళలోనూ మూయరు. పీఠం బయట నాటిన వేప వృక్షం అద్భుతంగా ఒదిగి పీఠానికి పవిత్ర గొడుగుగా మారింది. మంగళాంబికగా పూజిస్తారు. పీఠానికి అధిదేవతగా శబరిమల అయ్యప్ప స్వామి అష్టోత్తరం శ్రీలలితాదేవీ సహస్రనామ పారాయణ నిత్య పూజలో నిర్వహించడం ఆచారం. కార్తీక అమావాస్య, మహా శివరాత్రి రోజున కాశీ క్షేత్రంగా భావించే కాకినాడ విజ్జపు వాటికలో మహాశివునికి భారీ పుష్పార్చన సముద్ర తీరంలో సైకత శివలింగం రూపు దిద్ది మహాహారతితో నివేదన చేస్తారు. చవితికిగంధం రంగు వస్త్రాలతో నవరాత్రి దీక్షలు భారీ అన్నసమారాధన జరుపుతారు. భోగి రోజున గోవు పిడకలతో అగ్నిహోత్రం భారీ అన్న సమారాధన జరుగు తుంది. సంక్రాంతి రాత్రి అయ్యప్ప స్వామికి పడి హారతి ఉగాదికి మూలదేవతగా పెద్దింటమ్మ తల్లికి నివేదన జరుగుతుంది. 2025 ఉగాది నుండి ఆరాధకుల గృహాలలో ప్రతినెల 2వ ఆదివారం మూడవజామునందు త్రినాథ వ్రతం నిర్వహణకు సత్సంకల్పం చేశారు.

## వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన చెక్ లను బాధితు కుటుంబాలకు అందజేసిన కొండబాబు..




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 12:-శనివారం వనమాడి కొండబాబు స్వగృహం నందు జరిగిన కార్యక్రమంలో వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 4 లక్షల రూపాయలు చెక్ లను బాధ్యత కుటుంబాలకు వనమాడి కొండబాబు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గెద్దం పూర్ణ చంద్రశేఖర్, చోడిపిల్లి సతీష్, మూగు రాజు, అద్దేపల్లి గంగరాజు, దంగేటి సతీష్, చింతపల్లి తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా వైసిపి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కన్నబాబు మీడియా సమావేశం..

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 12:-..2024 సంక్రాంతికి 2025 సంక్రాంతికి చాలా తేడాలు కనిపిస్తున్నాయి.ప్రతి సంక్రాంతికి జగన్మోహన్ రెడ్డి ఏదో విధంగా ఎంతోకొంత డబ్బు వేసేవారు. ఈ సంక్రాంతికి చంద్రబాబు ఏ పథకం అమలు చేయకుండా ప్రజలను మోసం చేసారు.గతంలో అర్హత ఉన్న ప్రతి మహిళ అకౌంట్లో డబ్బులు పడేవి.సంక్రాంతికి ప్రతీ రైతుకు డబ్బులు వేసే వాళ్ళం.మీరు చెప్పిన సూపర్ సిక్స్ లో ఒక్క పథకం కూడా పండుగకు ఇవ్వకుండా పండుగ చేసుకోమంటున్నారు.వ్యాపారాలు లేక మార్కెట్లు వెలవెల పోతున్నాయి.సంక్రాంతికి చంద్రబాబు కానుక ఏమైపోయింది.మీ పప్పు లు నెయ్యి లు ఏమైపోయాయి. మీ బ్రాండెడ్ పథకాన్ని ఎందుకు ఇవ్వలేదు.రాష్ట్రంలో టిడిపిలోని పెద్ద పెద్ద నాయకులకు పండగ వచ్చింది తప్పితే సామాన్యులకు పండగ రాలేదు.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కక్షతో వైసిపి నాయకులను కార్యకర్తలను గ్రామాలనుండి తరిమేసారు. పండుగకు కూడా సొంత ఊరు రాలేని పరిస్థితి కొన్ని చోట్ల ఉంది.కేవలం 700 కోట్లు పాత బకాయిలు ఇచ్చి పండుగ చేసుకోమంటున్నారు. మీరు వదిలేసిన బకాయిలను జగన్మోహన్ రెడ్డి కూడా తీర్చారు.తిరుమల తిరుపతి దేవస్థానం టికెట్ల తొక్కిసలాటలో మరణించిన వారికి క్షమాపణలు ప్రభుత్వాధినేతగా చంద్రబాబు చెప్పాలి.తిరుమల వేంకటేశ్వర స్వామిని రాజకీయాల్లోకి లాగితే ఇటువంటి పరిణామాలే జరుగుతాయి.టిటిడి సమీక్ష సమావేశంలో ప్రైవేటు వ్యక్తులు కూర్చున్నారు. ఎన్నో ఆరోపణలు ఉన్న వారిని ఎందుకు సమావేశంలో కూర్చోబెడుతున్నారు. ఇది చాలా పెద్ద నేరం.ఏ ప్రాతిపదికన వారిని సమావేశానికి అనుమతించారు.మీరు టిటిడి లో ఆర్టిఫిషియల్ టెక్నాలజీని ప్రవేశపెట్టే ఈ ఉద్దేశం ఉంటే అధికారికంగా నోటిఫికేషన్ ఇచ్చి ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్న సంస్థలు ను ఎందుకు పిలవడం లేదు. నిన్న పవన్ కళ్యాణ్ కర్నూలు లో గ్రీన్ కో గత ప్రభుత్వం హయాంలో లో ఏర్పాటు చేసిన రెన్యువల్ ఎనర్జీ ప్రాజెక్టు ఎంతో గొప్పదని చెప్పడం చాలా సంతోషం.జగన్మోహన్ రెడ్డి మరోసారి అధికారంలోకి రారని నారా లోకేష్ ను బాండ్ పేపర్ మీద రాసి ఇమ్మన్న పారిశ్రామిక వేత్తల పేర్లు బయట పెట్టండి. ప్రజాస్వామ్యంలో ఇటువంటివి




సాధ్యమా ఇంత చిన్న లాజిక్ తెలియని పారిశ్రామిక వేత్తలు ఉన్నారా?పవన్ కళ్యాణ్ గారు చెప్పినట్టు గా మీ హనీమూన్ పిరియడ్ అయిపోయింది.సూపర్ సిక్స్ కాకుండా హ్యాపీ సండే అని కొత్త పథకం పెట్టారు. ఒక్క సండే మాత్రమే కాదు ప్రతిరోజూ హ్యాపీ గా ఉండేలా చూడండి.

## సీ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (సంపర )జనవరి, 12..నిజం చెపుతాం న్యూస్...సంపర ఎంప్లాయిస్ అసోసియేషన్(సీ )ఆధ్వర్యంలో సంపర గ్రామంలో ఆదివారం స్వామి వివేకానంద 162 వ జయంతి ఉత్సవాలు, సంపర ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆవిర్భావదినోత్సవం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సంపరఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డీ వెంకటేశ్వర్లు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా నిర్వహించిన విద్యావిషయక పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. మండలంలో 14 ఉన్నత పాఠశాలలో వివేకవర్ధిని, జస్ట్ థింక్,,డాక్యుమెంటేషన్ మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. నో ది డిఫరెన్స్ సో యువర్ రెస్పాన్స్ అంటూ బాలికలపై చేస్తున్న అఘాయిత్యాలపై వక్తృత్వ మరియు డాక్యుమెంటేషన్ పోటీలు, మండల స్థాయి మాస్టర్ రామానుజన్,మిస్ శకుంతల అంటూ అబ్బాయిల నుండి అమ్మాయిలనుండి వేర్వేరుగా గణిత పోటీ నిర్వహించి వారిని వినూత్నమైన రీతిలో సత్కరించారు.ఈ కార్యక్రమంలో 20వేల రూపాయల నగదు బహుమానాలను విద్యార్థులకు అందజేసారు.ఉన్నత పాఠశాల కోసం శ్రమించిన 20మంది తాపీ మేస్త్రీలకు ప్రశంసిస్తూ బహుమానాలను అందజేశారు సంక్రాంతి పండుగ సందర్భంగా పేదలకు 25 కుటుంబాలకు పేదలకు మిఠాయిలు బట్టలు పంపిణీ చేశారు. 20 ఏళ్ల క్రిందట ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ గా పనిచేసే రిటైర్ అయిన ఆకెళ్ళ సుబ్బారాయుడు దంపతులను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాకి చెందిన ఎం నాగార్జునను గణిత అవధాన సామ్రాట్ అనే బిరుదు తో సత్కరించారు.అలాగే ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సి వి వి సత్యనారాయణ, గ్రామ పెద్దలు తిబిరిశెట్టి ఆదినారాయణ, తిబిరిశెట్టి చిన్నారి, మండల లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మండ రాజారెడ్డి, స్వచ్ఛంద సేవకుడు వైవి ప్రసాద్, సంపర ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు ఒకే పాఠ్యపుస్తకం..

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా):ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ఇంటర్ సిలబస్.. పరీక్షల విధానంలో మార్పుల కోసం అభిప్రాయ సేకరణ చేస్తోంది. ఇదే సమయంలో విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గించేందుకు కొత్త ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. అన్ని సబ్జెక్టులకు కలిపి ఒకే పాఠ్య పుస్తక విధానం అందుబాటు లోకి తీసుకురావాలని నిర్ణయించారు. విద్యార్థుల హాజరు పైన కఠినంగా ఉండేలా నిర్ణయాలు ప్రకటించనున్నారు. ఒకే పాఠ్యపుస్తకం..విద్యార్థుల పై ఒత్తిడి లేని విద్యా విధానం అందుబాటులోకి తీసుకొచ్చేలా, పుస్తకాల బరువు పైన ఫోకస్ చేసారు. కొత్త ప్రతిపాదనల పైన చర్చ సాగుతోంది. పుస్తకాల మోతకు స్వస్తి పలకాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది.వచ్చే ఏడాది నుంచి సెమిస్టర్ల వారీగా అన్ని పుస్తకాలను కలిపి ఒకే పాఠ్యపుస్తకంగా తీసుకురావాలని నిర్ణయించింది. ఒకటి, రెండు తరగతులకు సంబంధించి మొదటి సెమిస్టర్?లో అన్ని సబ్జెక్టులను కలిపి కేవలం ఒకే పాఠ్యపుస్తకంగా తీసుకురానున్నారు. ఒకే పాఠ్యపుస్తకం అమలు పైన ఇప్పటికే నిపుణుల సలహాలు తీసుకుంటున్నారు. దీంతో పాటుగా మరో వర్క్‌బుక్ సైతం ఉంటుంది. రెండో సెమిస్టర్‌లోనూ అన్ని సబ్జెక్టులకు కలిపి ఒక పాఠ్యపుస్తకంగా ఇస్తారు. అలాగే వర్క్‌బుక్ ఉంటుంది. 3-5 తరగతులకు మొదటి సెమిస్టర్‌లో భాష సబ్జెక్టులు అన్నీ కలిపి ఒక పుస్తకం, వర్క్‌బుక్, ఇతర సబ్జెక్టులన్నీ కలిపి మరో పుస్తకం, వర్క్‌బుక్ ఇవ్వాలని నిర్ణయించారు. 9, 10 తరగతుల్లో ప్రస్తుతం ఉన్న హిందీ పాఠ్యపుస్తకాన్ని తొలగించి, రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణ మండలి రూపొందించిన పాత పుస్తకాన్ని తీసుకు రావాలని నిర్ణయం తీసుకున్నారు. పాఠశాల కు గైర్హాజరు అయితే.. విద్యార్థుల హాజరు విషయంలోనూ కొత్త విధానం అమలు



చేయనున్నారు. ఇకపై ఉపాధ్యాయులు అనుమతి లేకుండా గైర్హాజరయితే వారికి బదిలీల సమయంలో నెలకో పాయింట్ చొప్పున గరిష్ఠంగా 10 మైనస్ పాయింట్లు ఇవ్వనున్నారు.

## ఎం.ఎన్.ఆర్‌లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి )జనవరి 12..చల్లా శ్రీనివాస్ జిల్లా ఇంచార్జ్.. నిజం చెపుతాం న్యూస్..రంగురంగుల అందమైన రంగవల్లులు.. హరినామ సంకీర్తనలు ఆలపిస్తూ హరిదాసుల సందళ్ళు.. భోగి మంటల వెలుగుల్లో విద్యార్థుల ఆటపాటలు.. ఇలా ఒకటేమిటి.. సంక్రాంతి పండుగ ముందే వచ్చిందా అన్నట్టుగా అనపర్తి ఎమ్ ఎన్ ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో పండుగ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. అనాదిగా తెలుగు ప్రజలు అత్యంత వేడుకగా జరుపుకునే సంక్రాంతి పండుగ విశిష్టత ను భావి తరాలకు సజీవంగా అందించాలనే సదుద్దేశ్యంతో ఏటా విద్యాసంస్థల ప్రాంగణంలో వేడుకలు జరుపుతున్నట్టు ఎం.ఎన్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణ రెడ్డి అన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే సంక్రాంతి పండుగ పురస్కరించుకొని అనపర్తి ఎం.ఎన్.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు పండుగ విశిష్టతను విభిన్నంగా ప్రదర్శించారు. ముందుగా జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ తాడి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇంటర్ విద్యార్థులచే ముగ్గుల పోటీ నిర్వహించారు. అనంతరం గొబ్బెమ్మలపూజ, భోగభాగ్యాలను అందించే భోగిమంటల ఏర్పాటు చేసి దాని విశిష్టతను అందరికీ తెలియజేశారు. సాంప్రదాయ నృత్యాలు, దాండియా ఆటలు, యుక్త వయస్సు ఆడపిల్లల హంస నడకలు, యువకుల రాజసం ఉట్టిపడేలా విభిన్న అంశాలతో కూడిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదే విధంగా నానాటికి కనుమరుగవుతున్న తెలుగు సాంప్రదాయాలను భావితరాలకు సజీవంగా అందించేందుకుగాను తెలుగువారి సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు నిర్వహించారు. అనంతరం తెలుగు తల్లికి వందనం, పతంగుల పోటీ, హరిదాసుల సందడి అందరిని విశేషంగా అలరించాయి. ఇక జిల్లా వాసుల సంక్రాంతి సంబరంగా ప్రతిబింబించే కోడిపందాలను విద్యార్థులచే సరదాగా నిర్వహించారు. తెలుగువారి పౌరుషానికి పట్టుదలకు ప్రత్యేకంగా భావించే ఈ పందాలు ఆద్యంతం అందరిని అలరించాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎం.ఎన్.ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తాడి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగు లోగిళ్ళలో పండుగ సందడి తీసుకొచ్చే సంక్రాంతి పండుగను అందరు ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.




ప్రాచీన సంస్కృతి సంప్రదాయ వారసులుగా నేటితరం యువత వ్యవహరిస్తూ పండుగల ప్రాముఖ్యతను గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ ఎం.మాధవి లత, శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్స్ రామభద్రారెడ్డి, నవీన్, ఐఐటి అండ్ నీట్ ఇంచార్జ్ శివయ్య, సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ రషీద్ మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ఎస్సీఆర్ హిల్స్లో మకర సంక్రాంతి వేడుకలు



జూబ్లీహిల్స్ జనవరి 12(నిజం చెపుతాం న్యూస్)రహమత్నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి మకర సంక్రాంతి సందర్భంగా ఎస్పీఆర్ హిల్స్ మైదానంలో ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ ముగ్గుల పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ ముగ్గుల పోటీలో విజేతలకు కార్పొరేటర్ సిఎన్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు మొదటి ఆరుగురు విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు నాగవేణి మొదటి బహుమతిని గెలుచుకున్నారు తరువాత సరిత ఉమా శ్రీ, శివరంజని బి లక్ష్మి, లోక్య దీక్షిత ఆరవ బహుమతిని పంచుకున్నారు కార్పొరేటర్ సిఎన్ రెడ్డి స్వదేశీ గాలిపటాల తీగలను ఉపయోగించడం పక్షులకు హాని కలిగించకుండా ఉండటం వంటి సాంప్రదాయ పద్ధతులతో మకర సంక్రాంతిని జరుపుకోవడం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు తెలుగు సంస్కృతి సంప్రదాయాలలో పండుగ యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన చెప్పారు ఈ కార్యక్రమానికి డివిజన్ సీనియర్ నాయకులు హాజరయ్యారు.

# 77వ జయంతి సందర్భంగా పీజేఆర్ కు నివాళులర్పించిన సీఎన్ రెడ్డి




జూబ్లీహిల్స్ జనవరి 12(నిజం చెపుతాం న్యూస్) రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పీజేఆర్ 77వ జయంతిని పురస్కరించుకుని శ్రీరామ్ నగర్ చౌరస్తాలోని పీజేఆర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు పీజేఆర్ గొప్ప కార్మిక నాయకుడు కాంగ్రెస్ పార్టీ నుండి సీఎల్పీ నాయకుడిగా పనిచేసిన ప్రఖ్యాత రాజకీయ నాయకుడని ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఖైరతాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారని సిఎన్ రెడ్డి ప్రశంసించారు పీజేఆర్ కార్మిక ఉద్యమానికి చేసిన కృషి పేదలకు ఆయన అవిశ్రాంత సేవ సమాజంపై శాశ్వత ప్రభావాన్ని చూపాయి. ఆయన వారసత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది పీజేఆర్ జ్ఞాపకార్థం రహమత్ నగర్ డివిజన్ కు చెందిన సీనియర్ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు ఈ వేడుక పీజేఆర్ శాశ్వత ప్రభావాన్ని ప్రజా సేవ పట్ల ఆయన నిబద్ధతను గుర్తుచేసింది.

# పి జనార్ధన్ రెడ్డి 77వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఇ ఎల్

**- రామయ్య శాసనాల గలైయ్య శ్రీ కృష్ణ నగర్ వాసులు**



జూబ్లీహిల్స్ జనవరి 12(నిజం చెపుతాం న్యూస్)జూబ్లీహిల్స్ నియోజకవర్గం కృష్ణ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రహమత్ నాగర్ కాంటెస్ట్ కార్పొరేటర్ భవాని శంకర్ ఏర్పాటు చేసిన టైగర్ పి జనార్దన్ రెడ్డి జయంతి వేడుకలో పాల్గొన్న సందర్భగా పీజెఆర్ వారసత్వానికి నివాళులు అర్పించిన ఈ సభలో ఆయన సమాజానికి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు వేడుకల్లో భాగంగా 'అన్న దానం' కార్యక్రమం కూడా నిర్వహించారు ఈ కార్యక్రమం పిజెఆర్ శాశ్వత ప్రభావాన్ని ప్రజా సేవ పట్ల ఆయన నిబద్ధతను గుర్తుచేసింది పీజేఆర్ గొప్ప కార్మిక నాయకుడు కాంగ్రెస్ పార్టీ నుండి సీఎల్పీ నాయకుడిగా పనిచేసిన ప్రఖ్యాత రాజకీయ నాయకుడని ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఖైరతాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారని సిఎన్ రెడ్డి ప్రశంసించారు పీజేఆర్ కార్మిక ఉద్యమానికి చేసిన కృషి పేదలకు ఆయన అవిశ్రాంత సేవ సమాజంపై శాశ్వత ప్రభావాన్ని చూపాయి. ఆయన వారసత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది పీజేఆర్ జ్ఞాపకార్థం రహమత్ నగర్ డివిజన్ కు చెందిన సీనియర్ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు ఈ వేడుక పీజేఆర్ శాశ్వత ప్రభావాన్ని ప్రజా సేవ పట్ల ఆయన నిబద్ధతను గుర్తుచేసింది.

# పరుచూరి నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో పాల్గొననున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క




బోనకల్. జనవరి 11. నిజం చెబుతాం: మండల పరిధిలో బ్రాహ్మణపల్లి వద్ద నూతనంగా నిర్మించిన పరుచూరి పెట్రోల్ బంకును సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించనున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు ఒక ప్రకటనలో తెలిపారు.కావున మండల కాంగ్రెస్ నాయకులు , యువజన నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు

# కుమ్మరి సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ నిజం చెపుతాం జనవరి 12 కుమ్మరి సంఘము క్యాలెండర్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. షాద్ నగర్ నియోజకవర్గం కుమ్మరి సంఘం అధ్యక్షులు శ్రీ నడి కూడా శ్రీశైలం అధ్యక్షతన జరిగిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుగుతున్నటువంటి ఈ యొక్క క్యాలెండర్ ఆవిష్కరణకు విచ్చేస్తున్నటువంటి మన ప్రియతమ నేత వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రోజు రోజుకు సమాజంలో ఎంబీసీ కులాల ఆదరణ తక్కువ అవుతున్న తరుణంలో ఈ యొక్క వెనకబడిన కులాల అభివృద్ధి కోసం తోడ్పడాలని ఎమ్మెల్యే ను కోరడం జరిగింది. అదేవిధంగా కుమ్మరుల అభివృద్ధి కోసం మట్టి పాత్రలు తయారు చేసుకోవడానికి కొంత స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే ను కోరడం జరిగింది. గత శాసనసభ ఎన్నికల లో కుమ్మరులు శంకరన్న గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి ఆయనకు అండగా ఉండి ఆయన గెలుపులో పాలుపంచుకున్నందుకు కుమ్మరి బంధువులందరికీ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. మునుముందు రాబోయే రోజుల్లో కుమ్మరుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయానంద్, వీరన్న, తాలూకా అధ్యక్షులు నడి కూడా శ్రీశైల%శీ%, ప్రధాన కార్యదర్శి రాయికల్ శ్రీనివాస్, శ్రీశైలం, వెంకటయ్య, కృష్ణ, రాపోలు వెంకటేష్, పెంజర్ల రమేష్, దూసకల్ రమేష్, కృష్ణయ్య, సాయిబాబు, వెంకటయ్య, ఆంజనేయులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు విశ్వం, తిరుపతి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ముబారక్, పురుషోత్తం, జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



# నిజం చెపుతాం తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో క్యాంప్ కార్యాలయంలో నిజం చెపుతాం తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సత్యనారాయణ శాలువా తో సన్మానించారు. అనంతరం స్వీటు తినిపించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సత్యనారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ (నిజం చెపుతాం) తెలుగుదినపత్రిక ప్రజా సమస్యలు పై మంచి మంచి కథనాలు ప్రచురిస్తూ పాఠకుల మన్నన పొందుతుందన్నారు. ఈ కార్యక్రమం తోటి పత్రిక మిత్రులు స్టాలిన్ నాగేశ్వరరావు అనిల్ దాసరి వెంకట్ రవి కిరణ్ సురేష్ సుదీర్ నాగేశ్వరరావు మణుగూరు చెందిన జర్నలిస్టు లు పాల్గొన్నారు.

# మహిళలు అన్నీ రంగాలలో మరింత అభివృద్ధి చెందాలి...

**- 4వ, వార్డ్ లో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు....**




భద్రాచలం జనవరి 12 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మహిళలు అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందాలని డాక్టర్ దుర్గ భవాని, డాక్టర్ పి అనూష, డాక్టర్ ఎం సింధుజ అన్నారు.బండారు తులసి స్మారక సంక్రాంతి ముగ్గుల పోటీల సందర్భంగా బహుమతి ప్రధానోత్సవ సభలో వారు మాట్లాడుతూ దేశంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించినప్పుడే దేశము అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రపంచంలోనే తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ఎంతో విలువందని పేరు ఉందని అన్నారు. ముగ్గుల పోటీల సందర్భంగా మహిళలు అందరూ ఎంతో పోటీపడి ముగ్గులు వేశారని కార్యక్రమంలో పాల్గొని ముగ్గులు వేసిన వారందరికీ విజేతలకు వారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్ లేడీ ఎం సీతారత్నం, లైన్స్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ రామలింగేశ్వర రావు, ముగ్గుల పోటీలకు జడ్జిలుగా కే లక్ష్మి, అపర్ణ, పి సునీత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బండారు శరత్ బాబు, గడ్డం స్వామి, ఐద్వా నాయకులు డి లక్ష్మీ, ఎన్ లీలావతి, జి నాగలక్ష్మి వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు బండారు సరస్వతి జీ పద్మావతి సిహెచ్ విశాలాక్షి సిహెచ్ మంజుల, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మొదటి బహుమతి డి అక్షయ రెండవ బహుమతి కే దుర్గా మూడవ బహుమతి పి తేజస్విని గెలుచుకున్నారు. పోటీల్లో పాల్గొని ముగ్గులు వేసిన పదిమందికి కన్సోలేషన్ బహుమతులు పోటీలో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ డి ఫిరోజ్, జీనుగు నాగేందర్ రావు, రవి, రషీద్, పీవీ వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిజం చెపుతాం తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన నందిని విక్రమార్క మల్లు



బోనకల్ జనవరి 12 (నిజం చెపుతాం) మధిర నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో నిజం చెపుతాం తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఆవిష్కరించారులిఅమ్మ ఫౌండేషన్ చైర్మన్ నంది నమ్మను జిల్లా స్టాఫ్ రిపోర్టర్, గౌతమ్ శాలువా తో సన్మానించారు. అనంతరం స్వీటు తినిపించి, మధిర నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లు నందిని మాట్లాడుతూ (నిజం చెపుతాం) తెలుగుదినపత్రిక ప్రజా సమస్యలు పై మంచి మంచి కథనాలు ప్రచురిస్తూ పాఠకుల మన్నన పొందుతుందన్నారు. ఈ కార్యక్రమం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, మధిర మండల అధ్యక్షులు సోరంశెట్టి కిషోర్. ఎస్సీ సెల్ మధిర అధ్యక్షులు ధారా బాలరాజు. జిల్లా నాయకులు బిపి నాయక్, యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి మధిర. ఖమ్మం జిల్లా యువజన అధ్యక్షులు వేజడ్ల సాయి, మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు. జర్నలిస్టు లు పాల్గొన్నారు.

# క్రీడల పోటీలు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయి

**- చింతపల్లి వెంకటయ్య గౌడ్..**





మాద్గుల జనవరి 12 (నిజం చెపుతాం): సంక్రాంతి పండుగ వేళ యువకులు గ్రామాలలో ఉండే విద్యార్థులు క్రీడల పోటీలలో పాల్గొనడం వల్ల స్నేహ సంబంధాలు పెరగడంతో పాటు పోటీ తత్వం వస్తుందని చింతపల్లి వెంకటయ్య గౌడ్ అన్నారు.కలకొండ గ్రామపంచాయతీ పరిధిలోని శనిగల గుట్ట తండాలో చింతపల్లి వెంకటయ్య గౌడ్ జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించారు.ఈ సందర్భంగా క్రీడాకారులకు క్రీడా దుస్తులు, క్రికెట్ కిట్టు క్రీడాకారులకు అందజేసినట్టు చింతపల్లి వెంకటయ్య గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు యువత నిత్యం చదువుతోపాటు క్రీడలు, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని వారికి ఎప్పుడు నేను అండదండగా నిలుస్తానని చెప్పారు.అదేవిధంగా అప్పారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను గౌరవరం వెంకట్ రెడ్డి ప్రారంభించారు.అదేవిధంగా సంక్రాంతి పండుగ రోజు హనుమాన్ దేవాలయం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

# సమయం ఉన్నోడివా లేనోడివా అని చూడదు

**- అందరికీ సమయం ఒక్కటే**
**- సద్వినియోగం చేసుకోవడమే మన వంతు**



బోనకల్, జనవరి 11. నిజం చెపుతాం: అప్పుల అప్పారావుకైనా ఆర్థిక కుబేరుడుకైనా రోజుకు 24 గంటలు మాత్రమే ఉంటుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో టైం మేనేజ్మెంట్ అనే అంశంపై స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సెమినార్ లో పల్లా కొండలరావు ప్రసంగిస్తూ ఎంత డబ్బు వెచ్చించినా ఒక్క క్షణాన్ని కూడా ఎవరూ కొనలేరన్నారు. టైంని ఎవరూ మేనేజ్ చేయలేరన్నారు. ఉన్న సమయంలో తమ పనులను చక్కదిద్దుకోవడమే టైం మేనేజ్మెంట్ అవుతుందన్నారు. ప్రతి రోజూ చెత్త పనులు మానేయడం, చేస్తున్న మంచి పనులలో మెరుగుదల సాధించడం ద్వారా మిగిలే సమయాన్ని కొత్త మంచి పనులు నేర్చుకోవడం కోసం కేటాయించాలన్నారు. ప్రకృతిని కాపాడుకోవడం, ప్రజల్లో చైతన్యం, ఐకమత్యం పెంచడం, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తిని చేసే పనులు మంచి పనులు అవుతాయన్నారు. ఈర్ష్య, ద్వేషం, అసూయ, అవసరాలకు మించి డబ్బు కోసం ప్రాకులాడడం, లాభాల కోసం ప్రకృతిని విధ్వంసం చేయడం చెడ్డ పనులు అవుతాయన్నారు. నిన్నటి నీతో నేటి నిన్ను పోల్చుకుంటూ వ్యక్తిగతంగా, ఆర్థికంగా, కుటుంబ పరంగా, సమాజపరంగా, ప్రకృతి పరంగా చైతన్యంతో బాధ్యతగా ప్రవర్తించేలా ఎదగాలన్నారు. ఈ మార్పు జీవితాంతం కొనసాగించడం అలవాటు చేసుకోవాలన్నారు. నిద్ర, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, జ్ఞానం, చైతన్యం పెంచుకోవడం, ప్రకృతిని కాపాడుకోవడం, సమాజంలో మంచి విలువలు పెంపొందించడం అన్నీ పనులే అనుకుంటే ప్రతి ఒక్కరూ రోజుకు 24 గంటలు పని చేయాలన్నారు. కేవలం డబ్బు కోసమే పని చేయాలనుకోవడం మనిషి అసలైన పని కాదన్నారు. సిపిఎం జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం మహిళా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు...

భద్రాచలం జనవరి 12 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సంక్రాంతి సందర్భంగా మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ మరియు అధ్యక్షురాలు వసంత రాజేశ్వరి,ఆధ్వర్యంలో ముగ్గులు పోటీ కార్యక్రమం భద్రాచలం స్థానిక ఆదర్శనగర్ కాలనీలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు అధిక సంఖ్యలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్,పాల్గొని మాట్లాడుతూ.మహిళలు అన్ని రంగాల్లోకూడాముందుండాలని,ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ముగ్గుల పోటీలకు జడ్జిలుగా వ్యవహరించిన డాక్టర్ బుడగం మంజుల, పృథ్వి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.మొదటి బహుమతి మిక్సీ రెండో బహుమతి రైస్ కుక్కర్ కాపర్ బిందెనుపాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా బహుమానాలుగా ముఖ్య అతిథులు బుడగం శ్రీనివాస్,సరెళ్ళ నరేష్, అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాగం సుధాకర్, రాస మల్ల రాము, పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకులు కట్ట కళ్యాణి, తుమ్మల రాణి, ఒంగోలు దేవకి, బొంత రమణ, రూప,గౌరీ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు స్థానిక మహిళలు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం



### - వివేకానంద స్ఫూర్తి, స్మృతులపై ప్రసంగం

భద్రాచలం జనవరి 12 ని(జం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రికొత్తగూడెంజిల్లా:అఖండభారతావనికియువప్రపంచానికిస్ఫూర్తిప్రాయులుగా నిలిచిన గొప్ప మేధావి,భారతదేశ ఔన్యత్యాన్ని దశదిశలాచాటిచెప్పిన మహెూన్నతమూర్తి,మహర్షి స్వామి వివేకానంద జయంతి %ళి%యూత్ డే%రి%వేడుకలు స్థానిక ఆర్టీవో కార్యాలయం నందు రామకృష్ణ సేవాసమితి వారి నేతృత్వంలో ఏర్పాటుచేసిన సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై, ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతిప్రజ్వలన చేసి, కార్యక్రమానుద్దేశించి ప్రసంగించిన భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులుతెల్లం వెంకటరావు,ఈ కార్యక్రమంలోమండల సంబధిత అధికారులుమాజీప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, నాయకులు, రామకృష్ణ సేవాసమితి ప్రతినిధులు, మహిళలు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిజం చెపుతాం న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఆర్డీఓ వి శ్రీనువాస్ రెడ్డి



హుజూర్ నగర్ జనవరి 12 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ ఆర్డీఓ కార్యాలయంలో నిజం చెపుతాం న్యూస్ పేపర్ క్యాలెండర్ ను ఆర్డిఓ. వంగార శ్రీనువాస్ రెడ్డి క్యాలెండర్ నుఆవిష్కరించారు ఆర్డీవో మాట్లాడుతూ నిజం చెపుతాం న్యూస్ దినపత్రిక నియోజకవర్గ వార్తలు సేకరించి ప్రశంసాలు పొందుతుంది అన్నారు అదేవిధంగా. అక్షరంతోసమాజ సేవ చేస్తున్న నిజం చెపుతాం న్యూస్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్డిఓ వీ . శ్రీనివాస్ రెడ్డి నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ ప్రతినిధి బండి నాగేశ్వరరావు .ఉదయం పత్రిక ప్రతినిధి. బొడ్డు గోవిందరావు పాల్గొన్నారు

## బిజెపి నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షుడిగా గొడ్డేటి పవన్ కుమార్ యాదవ్



నెరేడుచెర్ల జనవరి 12 నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా గొడ్డేటి పవన్ కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు ఇప్పటి వరకు మండల కోశాధికారిగా పదవి బాధ్యతలు నిర్వహించారు భారతీయ జనతా పార్టీ స్టేట్ డిసిప్లినరీ కమిటీ సభ్యులు నాగురావ్ నామాజీ ఆధ్వర్యంలో ఎంపిక చేసినట్లు నూతనంగా ఎన్నికైన గొడ్డేటి పవన్ కుమార్ యాదవ్ తెలిపారు నాపై ఉంచిన ఈ బాధ్యతను శక్తి వంచన లేకుండా కృషి చేసి పార్టీ బలోపేతానికి పాటుపడతానని ఆయన తెలిపారు నా ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు బొబ్బ భాగ రెడ్డి, మాజీ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, బిజెపి స్టేట్ నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి, గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నా వెన్నంటే ఉండి నను ప్రోత్సహిస్తున్న మాజీ మండల అధ్యక్షులు, నూతనంగా జిల్లా కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైన పార్థనబోయిన విజయ్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు




నెరేడుచెర్ల జనవరి 12 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మెయిన్ సెంటర్ నందు స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను సరికొప్పుల నాగేశ్వరరావు జింకల భాస్కర్ దేవి రెడ్డి నాగిరెడ్డి యారవ సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో పలువురు ప్రముఖులు హాజరై స్వామి వివేకానంద గారి ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని, వారి యొక్క స్ఫూర్తిని అందరూ పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి బట్టు మధు కొదమగుండ్ల నగేష్ అరిబండి సురేష్ నాగిరెడ్డివెంకట్ రెడ్డి సోమేశ్ కొప్పు రామకృష్ణ బాల వెంకటేశ్వర్లు తాళ్ల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు....

# హుజూర్నగర్ నియోజకవర్గాన్నిఅభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...

### - కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజలు సంతోషంగా ఉన్నారు.
### - రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.




నేరేడుచర్ల, జనవరి 12 (నిజం చెపుతాం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై రాష్ట్రంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిఅన్నారు. ఆదివారం సూర్యా పేట జిల్లా నేరేడుచర్ల పట్టణ. మండలం పరిధిలోని పలు అభివృద్ధి పనులకు శంఖుస్థావన చేసిన అనుతరు తిరుగు ప్రయాణంలో నేరేడుచర్లలో హెలిపాడ్ వద్ద విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజలందరికి సంక్రాం తిశుభాకాంక్షలు తెలిపారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుత విజయాలు సాదించిందన్నారు. ప్రతివక్ష పార్టీలు ఓర్లలేక, జెలసీతో ఏం చేయాలో పాలుపోక అక్కసుతో ఏవేవో మాట్లాడుతున్నారు తప్ప ఏ కోణంలో చేసినా ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. బీసీ గణన చేపట్టడంతో పాటు, సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు పోతుండముతో భారతదేశంలో ఏ రాష్ట్రం సాధించని సామాజికి న్యాయం తెలంగాణలో పాటిస్తున్నామన్నది. అన్ని వర్గాల వారికి తెలుసన్నారు. సామాజికి న్యాయం విషయంలో చిత్త శుద్ధిగా ఉన్నామన్నారు. సంవత్సర కాలంలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చి యువతకు పెద్ద పీఠ వేశామన్నారు. విద్యార్థులకు అన్ని రకాలుగా మేలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. భారతదేశంలో అతి ఎక్కువ సొమ్ము రుణమాపీకి ఖర్చు చేసింది తెలంగాణ ప్రభుత్వమే అన్నారు. రూ.2500 కోట్లు రైతు భరోసాకు కేటాయించామన్నారు. ప్రతి ఎకరాకు ఏడాదికి 12వేలు ఇస్తున్నామని. ఇప్పుడు సంక్రాంతి తరువాత అకౌంట్లలో జమ చేస్తామన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమిలో పంట వేయకపోయినా రైతు భరోసా అందిస్తామ న్నారు. ఏ ప్రభుత్వం ఇవ్వని విదంగా మొట్టమొదటి సారి తెలంగాణలో రైతు కూలీలకు రూ.12వేలు సంవత్సరానికి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పదేళ్లలో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. ఇచ్చిన బియ్యం పనికిరాకుండా పోయాయి అన్నారు. రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్కు తరలాయని, వీర్లకు, కోళ్లదానాకు వనికి వచ్చాయని, పేదలకు ఉపయోగపడకుండా పోయాయన్నారు. తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని. పాత రేషన్ కార్డులలో నమోదు కావాల్సిన వారు ఉంటే పేర్లు కూడా నమోదు చేస్తామని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు ఇచ్చి ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యం ఇసా బిమని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరిపాలో గత ప్రభుత్వాల కంటే రాష్ట్రంలో 66.67 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండించి రికార్డు సృష్టించామన్నారు. పండించిన ప్రతి గింజ కొనుగోలు చేసి రైతులకు వెం బనే నగదు చెల్లించామన్నారు. సన్న ధాన్యం వండించిన రైతులకు బోనస్ ఇచ్చినట్లు తెలిపారు. హైద్రాబాద్ ప్రపంచ నగరాలతో సమానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఇతర నగరాలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. హైద్రాబాద్ ఒక మహానగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. మూసీనది పునర్జీవనం. మెట్రో రైలు పొడిగింపు, స్పోర్ట్స్ విశ్వవిద్యాలయం, స్టిల్స్ విశ్వవిద్యాలయం వంటి ఎన్నో కొత్త పథకాలు తీసుకు వచ్చామని, హైద్రాబాద్ తో పాటు తెలంగాణ ప్రపంచ పటంలో, కొత్త రికార్డు సృష్టించే విదంగా మారబోతున్నాయన్నారు. రాష్ట్రంలో 22 వేల 500 కోట్లతో 45 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ప్రకటించారు. అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇళ నిర్మించుకునేందుకు రూ.5లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు రూ. 6లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం రికార్డు సృష్టించబోతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులం అందరం 24 గంటలపాటు, 365 రోజులు రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్నామన్నారు. తెలంగాణ ఐదేళ్లలో ది బెస్ట్ రాష్ట్రంగా మారబోతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ వార్ తాసిల్దార్ సైదులు గౌడ్ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ ఆలక సరిత సైదిరెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి నూకల సందీప్ రెడ్డి, కౌన్సిలర్లు



రణపంగా నాగయ్య, బైరెడ్డి జితేందర్ రెడ్డి, షేక్ బాషా, తాళ్లూరి సాయి, లలితా భరత్ కోదమగుండ్ల సరిత నగేష్ మార్కెట్ డైరెక్టర్ మచ్చ శీను, సహకార సంఘం డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య నేరేడుచర్ల ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్ పాలక వీడు మండల అధ్యక్షులు ఎఎన్ సుబ్బారావు, మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్, మాజీ జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ నాయక్ ,నేరేడుచర్ల మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు చలసాని శ్రీనివాసరావు చలసాని రాజీవ్ పారేపల్లి సత్యనారాయణ బుడగ వెంకటేశ్వర్లు పాల్వాయి కృష్ణమూర్తి , కొడాలి భాస్కరరావు వెంకటేశ్వర్లు ,రాచకొండ అజయ్ ,కుంకు శ్రీనివాస్ రమేష్ బాబు,ఆకారపు వెంకటేశ్వర్లు ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సాక్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ మహిళా కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు అభిమానులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

హుజూర్ నగర్ జనవరి 12 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణంలో స్వామి వివేకానంద స్ట్రాచ్ దగ్గర ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లిపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ మరియు కమిటీ వారు హుజూర్ నగర్ ప్రముఖులు పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భారతీయ తత్వవేత్త అయిన స్వామి వివేకానంద జన్మదినాన్ని జరుపుకుంటున్నట్లే కూడా హుజూర్ నగర్ పట్టణంలో ఘనంగా జయంతి వేడుకలను జరపడం జరిగింది జనవరి 12న జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని యువతకు స్ఫూర్తినిచ్చి సాధికారతను అందించిన ఆయన తత్వాలు, బోధనలకు నివాళు లర్పిస్తువిగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు తన్నీరు మల్లికార్జున్ రావు మరియు స్వామి వివేకానంద కమిటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుడి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది యువత అన్ని రంగాలలో ముందుండాలనీ జాతీయ యువజన దినోత్సవం స్ఫూర్తిని పెంచడంతోపాటు దేశం మొత్తం అభివృద్ధి, సమాజంలో మార్పు తీసుకురావడానికి స్వామి వివేకానంద పాటుబడినట్లుగా మన దేశ యువత మార్గనిర్దేశం చేసే అవకాశాలతో మరింత



ఉధృతం చేయబడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కష్టాల శ్రవణ్ కుమార్ హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కోల్లపూడి యోహాన్ ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ యాదవ్. 15వ వార్డు ఇంచార్జ్ లచ్చుమల్ల నాగేశ్వరరావు. యూత్ నాయకులు ములకలపల్లి రాంబాబు. ఎన్ ఎస్ యు ఎల్ పట్టణ అధ్యక్షుడు షేక్ ముస్తఫా. శ్రీను. సోషల్ మీడియా వారియర్స్. కొత్తూరి క్రాంతి. షేక్ అనీఫ్. కందుకూరి రాము. చలిగంటి గణేష్. పత్రిక విలేకరి బండి నాగేశ్వరరావు .ప్రతిధర విద్యార్థులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఇండ్ల స్థలాలు కేటాయించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

### -జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని మంత్రి ఉత్తము వినతి



నెరేడుచెర్ల జనవరి 12 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలంలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ ఆదివారం టీయుడబ్ల్యూజే ఆధ్వర్యంలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. నేరేడుచర్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం కోసం విచ్చేసిన మంత్రిని పలువురు జర్నలిస్టులు కలిసి ఇండ్ల స్థలాలు కేటాయించాలని వినతి ప్రతం అందజేయగా సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే ప్రభుత్వ స్థాలాలను గుర్తించి పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దొంతిరెడ్డి కర్నాకర్ రెడ్డి, టిఎన్. స్వామి, అలక సైదిరెడ్డి, ఈగ శ్రీనివాస్, మానుకొండ రాంరెడ్డి, రాజు, శ్రీను, యారవసురేశ్, వీరయ్య, శంకరాచారీ ఉన్నారు.

## మహారాజుల అధ్యక్షులుగా ఇంజమురి శ్రీనివాస్

నేరేడుచర్ల/ జనవరి 12 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండల కేంద్రంలోని శివాజీ నగర్ లో మాదిగ మహారాజుల అధ్యక్షులుగా ఇంజమూరీ శ్రీనివాసులు తండ్రి వెంకటయ్యను ఆదివారం ఏకగ్రీవంగా పెద్ద మాదిగ వారసత్వ వతన్ ప్రకారం బర్రె కుటుంబానికి చెందిన శ్రీనివాసును ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దలు కొత్తవారికి అవకాశం కల్పించి అధ్యక్షులుగా నిర్వహించవలసినటువంటి కాలంలో నిర్వహించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య ఎల్లయ్య మట్టయ్య నరసింహ దావీదు చంద్రయ్యా. గ్రామ పెద్దలు అందరు పాల్గొన్నారు

## వివేకానంద జయంతి




నెరేడుచెర్ల జనవరి 12 నిజం చెపుతాం న్యూస్: లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద గారి జయంతిని ఘనంగా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి,జోన్ చైర్ పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్టిక్ పర్సన్ బట్టు మధు పాల్గొని మాట్లాడుతూ వివేకానంద గారి సిద్ధాంతాలు వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ఉన్నతమైన స్థాయిలో ఉండి భారతదేశాన్ని ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా నిలపాలని కోరారు ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, గుండా సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాసరావు,పూర్ణచంద్రారెడ్డి, కీత కనకయ్య , చిత్రం. విశ్వనాధ్ చిలక రాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి, దిష్లా నాయక్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



హుజూర్ నగర్ జనవరి 12 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణంలోని 21 వ వార్డులో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 70 మంది మహిళలు పాల్గొన్నారు. పోటీలలో పాల్గొన్న మహిళలకు ప్రథమ ద్వితీయ,తృతీయ,చతుర్ధ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి నిర్వాకులు బహుమతులు అందజేయడం జరిగింది. ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులను గెల్లి అర్చన రవి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు పోలిశెట్టి ఝాన్సీ, పాపారావు, 21వార్డ్ కౌన్సిలర్ వీర్లపాటి గాయత్రి భాస్కర్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ నాగేశ్వరరావు, కొండలు, వెంకటేశ్వర్లు, ఉప్పల రామ్ నరేష్, తమ్మన సుజాత, ఆంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 25 సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు



**- ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు**
**- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు-**
**- పాల్గొన్న కొడంగల్ మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్.**

కోదాడ, జనవరి 12 (నిజం చెపుతాం)పట్టణంలోని ప్రతిభ పాఠశాలలో 1999- 2000 సంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన ఆనాటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నాగుబండి లక్ష్మయ్య తోటలో నిర్వహించారు. ఆనాటి విద్యార్థులంతా ఒకేచోట కలుసుకుని, నాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. పదో తరగతి పూర్తి అయ్యి 25 సంవత్సరాలు సిల్వర్ జూబ్లీ వేడుక అట్టహాసంగా నిర్వహించారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఎవరు ఏ హెూదా లో ఉన్నారు అని తెలుపుతూ వారి కుటుంబ సభ్యులను పరిచయం చేసుకున్నారు. చిన్నారులతో నిర్వహించిన సాంస్కృత కార్యక్రమాలు అందరి నీ అలరించాయి.ముఖ్య అతిథులుగా కొడంగల్ మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పలువురిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి...

**- క్రీడల అభివృద్ధికి ఖ్యాతి చేస్తున్న కృషి అభినందనీయం. సీఐ రజిత రెడ్డి**



కోదాడ, జనవరి 12(నిజం చెపుతాం) కోదాడ పట్టణంలో రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ఏర్పాటుచేసి క్రీడల అభివృద్ధికి పాలడుగు ఖ్యాతి చేస్తున్న కృషి అభినందనీయమని కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, పలువురు పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. పట్టణంలోని తేజా టాలెంట్ స్కూల్లో ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ . యువతకు విద్యతోపాటు క్రీడల్లో ప్రావీణ్యం ఉంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి మాట్లాడుతూ రెండు రోజులపాటు కోదాడలో పోటీలను నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒకరికి కృతజ్ఞతలు తెలిపారు. రెండవ రోజు 12 జిల్లాల నుంచి 120 మంది క్రీడాకారులు పాల్గొనగా టాప్ చాంపియన్ షిప్ యూత్ జూనియర్,సీనియర్ విభాగం మెన్ లో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా వారు విజేతలుగా నిలిచారు. ఉమెన్ విభాగంలో సూర్యాపేట జిల్లా విజేతలుగా నిలిచారు. వీరితోపాటు ఉత్తమ వెయిట్ లిఫ్టర్ యూత్ ఉమెన్ విభాగంలో ఖమ్మం జిల్లాకు చెందిన ఏ తోని శ్రీ జూనియర్ సీనియర్ విభాగంలో సిహెచ్ అనూష మేడ్చల్ మల్కాజ్ గిరి, మెన్ బెస్ట్ వెయిట్ లిఫ్టర్ యూత్ లో ఖమ్మం కు చెందిన కే అభిరామ్ జూనియర్ సీనియర్ లో కే మోహన్ లు బెస్ట్ వెయిట్ లిఫ్టర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. వెయిట్ లిఫ్టింగ్ పోటీలను కోదాడ ప్రాంతానికి పరిచయం చేసిన తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతిని పలువురు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకట్రావు, ఎస్ ఆర్ కె మూర్తి, దేవ బత్తిని నాగార్జున, కోటిరెడ్డి, వేనేపల్లి శ్రీనివాసరావు,ఆకుల శ్రీనివాస్,సూర్యపేట జిల్లా అధ్యక్షులు పుల్లారావు, జానకిరామయ్య, హనుమంత రాజు, శివ,కృష్ణమూర్తి, శ్రీనివాస్, గణేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి**

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిది జనవరి 12 (నిజం చెపుతాం )స్వామి వివేకానంద జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ మరియు టీ పి యూ ఏస్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం యువజన సంఘాల నారాయణఖేడ్లో నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు సంజీవరెడ్డి వివేకానంద విగ్రహానికి పూలమాల సమర్పించిన అనంతరం మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారత కీర్తిని చాటిన వివేకానందుడు అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. బలహీనులతో సమాజ నిర్మాణం సాధ్యం కాదని అందరూ మానసిక శారీకా ఆరోగ్యవంతులై దేశ నిర్మాణంలో ముందు ఉండాలన్నారు. నేటి సమాజంలో యువత సామాజిక సేవలో ముందుండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులలో దేశభక్తి సమాజం పట్ల బాధ్యతను నేర్పాలన్నారు. అందుకోసమే తామందరం 2006లో లైన్స్ క్లబ్ ను స్థాపించి అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా తపస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను సన్మానించి 2005 సంవత్సరం నూతన డైరీ అందజేశారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో గణితంలో నైపుణ ప్రదర్శించి ఉత్తమ బహుమతిని సాధించిన వినయ్ కుమార్ ని ఎమ్మెల్యే సంజీవరెడ్డి సన్మానించారు ఈ కార్యక్రమంలో లైన్స్ బాధ్యులు చంద్ర శేఖర్ ఆచార్య రాజ్ కుమార్ జైపాల్ రెడ్డి,తపస్ బాధ్యులు రమేష్ చంద్రకాంత్ రాజయ్య జగదీష్ రతన్ సింగ్, సుదర్శన్,చంద్రశేఖర్, రామ కృష్ణ రెడ్డి, కిషన్, మచందర్, సతీష్, వివిధ యువ జన సంఘాల వాళ్ళు పాల్గొన్నారు





# గ్రామాల చెరువులకు నీటిని అందించాలి...

**- జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివకుమార్)**

జనగామ జిల్లా లింగాల గణపురం జనవరి 12 ( నిజాం చేపుతం)స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు గౌరవ కడియం శ్రీహరి ఆదేశాల మేరకు లింగాలఘనపురం మండల అధ్యక్షులు, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివకుమార్) ఆధ్వర్యంలో మండలం లోని లింగాలఘనపురం, కళ్లెం, చిక్కులోనిగూడెం, మందోనిగూడెం, నాగారం,నెల్లుట్ల గ్రామాల లోని 18%ూ,16ూ, 15ూ% కాలువలను పరిశీలించి ఆయా అధికారులు, కాంట్రాక్టర్ లతో మాట్లాడి దాదాపు అన్ని గ్రామాల చెరువులకు నీటిని అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఫసక్ చైర్మన్ మల్లా శ్రీశైలం , జీడికల్ దేవస్థానం చైర్మన్ ఏలే మూర్తి , జనగామ మార్కెట్ డైరెక్టర్ నీలం మోహన్ , మాజీ ఎంపీటీసీ కేమిడి బిక్షపతి , గవ్వల మల్లేశం ,మండల ఉపాధ్యక్షులు పడిదే రాజశేఖర్ , జిల్లా ఓ బి సి నాయకులు బెజ్జం ఆంజనేయులు , నాగారం మాజీ సర్పంచ్ బోట్ల భాస్కర్ , వడ్డీచర్ల మాజీ ఉపసర్పంచ్ చిటుకుల వెంకటేషమ్ లింగాలఘనపురం గ్రామశాఖ అధ్యక్షులు రాజారవీందర్ , యువజన నాయకులు ధారం నవీన్ ,దేవరాయ రాజు , కళ్లెం గ్రామ సీనియర్ నాయకులు నకిర్త రాములు , చెన్నూరి ఆంజనేయులు , అధికారులు, కాంట్రాక్టర్లు ఆయా గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు



## చిల్కానగర్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్జనవరి 12 (నిజం చెబుతాం)స్వామీ వివేకానంద యువక్ సంఘ్ అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఇంద్రాల రమేష్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతిలి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై కొండల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ బేతీ సుభాష్ రెడ్డి బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్ రాజ్ డాక్టర్ రావినూతల శశిధర్ నాయిని బుచ్చి రెడ్డి బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి అరటికాయల భాస్కర్ ముదిరాజ్ బిజెపి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు, తాడూరి శ్రీనివాస్ బోరంపేట మురళి కోళ్ల రవికుమార్ గౌడ్ స్థానిక అఖిలపక్ష నాయకులు గ్రామ పెద్దలు కుల సంఘ నాయకులు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు వివేకానంద యువక్ సంఘం సభ్యులువ్యవస్థాపకులు కటకం శ్రీకాంత్ ఠాకూర్ ఉమేష్ సింగ్ కటకం సంజయ్ సలహాదారులు ముక్కల రామకృష్ణ ముక్కాలా హరికృష్ణ చిలువేరు సత్యనారాయణ ముష్యం జయచందర్ గనోరే నర్సింగ్ రావు సకినాల ప్రసాద్ దండుగుల స్వామి జంగా వెంకటేష్ జంజీరాల శరత్ కుమార్ ఆలే నరేందర్ అఖిలేష్ నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు,

# కొమ్మూరి ప్రతాప రెడ్డి ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

జనగాం జిల్లా జనవరి 12(నిజం చెప్తాం): కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు పార్లమెంటు సభ్యులు ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం వేడుకలు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి , జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల పార్టీ అధ్యక్షులు నూకల బాలిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడ శ్రీనివాస్ , మేకల సమ్మయ్య,డీసీసీ కార్యదర్శి బృంగి భాస్కర్, డీసీసీ జాయింట్ సెక్రటరీ గొలుసుల దుర్గేష్,గంగం బుచ్చిరెడ్డి, బంధారం క్రాంతి, పట్టణ వార్డు అధ్యక్షులు మల్లారెడ్డి, మచ్చ ప్రవీణ్, నోముల రాజు, భైరగోని రఘు, అర్షద్ రహమాన్,బీర్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఒక తిరుగులేని శక్తిగా నాయనమ్మ ఇందిరా గాంధీ గారి రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ఈరోజు దేశంలోనే అగ్ర మహిళా నాయకురాలుగా భారతదేశ రక్షణ కోసం ప్రజాస్వామ్య హక్కుల కోసం పార్లమెంట్ లో గలమెత్తుతూ ఇందిరా గాంధీ గారిని తలపిస్తున్నటువంటి ప్రియాంక గాంధీ గారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ఈ దేశము మర్చిపోలేని మహా నేతగా ఎదగాలని ఈ సందర్భంగా వారు అన్నారు.

**మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు...**

రాష్ట్ర కార్యదర్శి వంగాళ కళ్యాణి,టౌన్ అధ్యక్షురాలు జక్కుల అనిత, రాష్ట్ర కార్యదర్శి బుట్రెడ్డి శ్రీలత,జనగామ మండల అధ్యక్షురాలు కాముని జయ,అండాలు, అన్నపూర్ణ, మున్నీ బేగం, శ్రీలత, ఉమామహేశ్వరి, సక్కు బాయి తదితరులు పాల్గొన్నారు



# స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 (నిజం చెబుతాం)చిల్కానగర్ డివిజన్లోని స్వామి వివేకానంద యువకు సంఘ అధ్యక్షులు ఈరేలి రవీందర్ రెడ్డి మరియు సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 162 వ స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే కార్పొరేటర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారన్నారు. దేశ భవిష్యత్తు అయిన యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన స్వామి వివేకానంద ఆశయాలను ఆచరణలో పెడితు దేశ అభివృద్ధిలొ యువత ఒక గొప్ప పాత్ర పోషించాలి అని అన్నారు. ఏ రోజైతే యువత పూర్తి క్రియాశీలకంగా దేశ అభివృద్ధికి పాటుపడుతుందో ఆ రోజే మనము స్వామి వివేకానంద కి నిజమైన నివాళులు అర్పించినట్టు అని అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిల్కానగర్ డివిజన్ పుర ప్రముఖులు యువక్ సంఘ నాయకులు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఉప్పల్ బాగాయత్ లో సంక్రాంతి సంబరాలు..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 ( నిజం చెబుతాం)మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ 8 ఎకరాల పార్కు ప్రాంగణంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటినాయి. ఈ సంక్రాంతి సంబరాల్లో ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి , బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పా రెడ్డి , ఐ ఫోకస్ ముఖ్య సభ్యులు వాసుదేవ శర్మ , ఇంటిలిజెన్స్ డి.ఎస్.పి నరసింహారెడ్డి ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి పాల్గొన్నారు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ముఖ్యంగా ముగ్గుల పోటీలు, గంగిరెద్దుల నృత్యాలు, హరిదాసుల కథలు, పిల్ల, పెద్దల ఆటపాటలు, లాంటి తెలుగువారి సాంప్రదాయ కార్యక్రమాలు ఘనంగా జరిగినాయి. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ఉత్సాహవంతమైన మహిళలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు భువనేశ్వరి టౌన్షిప్ (ఆనంద్ స్వామి) విష్ణు మైనింగ్ (శ్రీనివాసరావు) వారి సహకారంతో అతిథుల చేతుల మీదగా ప్రథమ బహుమతి విజయ, ద్వితీయ బహుమతి ప్రశాంతి, తృతీయ బహుమతి పావని, నాల్గవ,ఐదవ బహుమతులు నీరజా, సుచరిత బహుమతులతోపాటు ఆరు సంవత్సరాల చిన్నారి మహిరా



ఎంతో ఓపికతో చాలా చక్కగా వేసిన ముగ్గుకు కూడా బహుమతి ఇవ్వడం జరిగింది. పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అద్దం పట్టినట్టుగా ఒక మహిళ వేసిన ముగ్గు ఎంతో ఆకట్టుకుంది. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి మధురా చారిటబుల్ ట్రస్టు తరపున ప్రథమ, ద్వితీయ, తృతీయ, విజేతలకు ధన రూపంలో 10000 రూపాయలు అందజేశారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దుబ్బ నరసింహారెడ్డి



, సల్ల రాజి రెడ్డి , సల్ల వీరారెడ్డి , గోనె అర్జున్ రెడ్డి , షామీర్పేట్ ధర్మారెడ్డి , మేకల హనుమంత్ రెడ్డి , అసోసియేషన్ సభ్యులు ఒక్కంటి శ్రీనివాసరావు, చంద్రశేఖర్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చిరంజీవి, సుభాన్ రెడ్డి, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి, శ్రీధర్ రెడ్డి, వెంకటయ్య, నరేంద్ర చౌదరి, సునీల్, అంజిరెడ్డి, మధుసూదన్ రావు, సుధాకర్ రెడ్డి, మహేష్,గణేష్, కిషన్ రావు, కోటేశ్వరరావు, అదేవిధంగా ముగ్గుల పోటీల నిర్వాహకురాలు మంజుల, స్వప్న, భగాయత్ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడ్చల్ నియోజకర్గంలో బిజెపి పార్టీలోకి వెల్లువలా వలసలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 (నిజం చెబుతాం)దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ నేతృత్వంలో నడుస్తున్న సుపరిపాలన రాష్ట్రంలో కూడా అతి త్వరలో రాబోతోంది అనే నమ్మకంతో భారతీయ జనతా పార్టీలోకి వలసలు వెల్లువలా వస్తున్నాయని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.ఆదివారం బిజెపి జవహర్ నగర్ వెస్ట్ అధ్యక్షులు కమలాకర్ ఆధ్వర్యంలో 26వ డివిజన్ కార్పొరేటర్ బాబు సుమారు 300 మంది కార్యకర్తలు వీటిల సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది... ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ,మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి నాగారం మున్సిపాలిటీ చైర్ పర్సన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి ,బిజెపి మున్సిపల్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 12 (నిజం చెబుతాం )మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ ఇంద్రనగర్ కాలనీ ఫేజ్-2 వెల్ఫేర్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీకి సంబంధించి ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కారం చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఎమ్మెల్యేను , కార్పొరేటర్ను , మాజీ కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు వంజరి ప్రవీణ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, సెక్రటరీ కాలే, రంగారెడ్డి, ఆర్ కె రెడ్డి, కృష్ణమూర్తి, లక్ష్మీ, శోభ గౌడ్, విజయ రెడ్డి, అలీముద్దీన్, శ్రీధర్ రెడ్డి, జగన్, స్వాతి, సతీష్, జనార్ధన్, బాబూరావు, ఆంజనేయులు, వీరాజు యాదవ్, ప్రకాష్, విష్ణు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మనోహర్ రెడ్డి, శివకుమార్, సంతోష్ యాదవ్, లక్ష్మీ, శ్రీనివాస్ రెడ్డి, గిరీష్, ఆదిశంకర్, రవికుమార్, ప్రసాద్, ఉమామహేశ్వర రావు, పరశురామ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 (నిజం చెబుతాం)రామంతపూర్ పద్మశాలి సంఘం క్యాలెండర్ నీ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోష్నా నాగేశ్వర్ రావు పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద ని జయంతి కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్. జనవరి 12 (నిజం చెబుతాం)ఆదివారం ఉదయం వివేకానంద జయంతి సందర్భంగా చాకలి బస్తీ లో గల వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటుచేసిన వివేకానంద జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని యువతకు ఆదర్శంగా ఉన్న వివేకానందుని సూక్తులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాయకులు, అభిమానులు,బి ఆర్ ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 (నిజం చెబుతాం)స్వామి వివేకానంద గారి 163వ జయంతి ఉత్సవాల సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లో హెచ్ బి కాలనీ ఫేస్-1 ప్రధాన కూడలిలో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ లేవండి, మేల్కోండి, గమ్యం చేరే వరకూ విశ్రమించకండి అని యువతకు స్ఫూర్తినిచ్చిన ఆధునిక భారతీయ మునీశ్వరుడు, మరుగున పడిన భారతీయ సంస్కృతి మరియు ధర్మాల యొక్క తేజస్సును ప్రపంచానికి ఘనంగా చాటిచెప్పిన గొప్ప మహనీయులు అని శ్రీ స్వామి వివేకానంద గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సింహ రావు, ఎనుముల మహేష్, రాంప్రదీప్, పి.బ్రహ్మచారి, పసునూరి బ్రహ్మచారి, ఉల్లెం బాలరాజు, గడియారం రామకృష్ణ, కృష్ణమూర్తి, అశోక్, నవీన్ గౌడ్, కుమార్, లింగం, చారి, బాలయ్య గౌడ్, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి శుభాకాంక్షలు తెలిపిన చిలకనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు గోనే శ్రీకాంత్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 (నిజం చెబుతాం)భరతమాత ముద్దుబిడ్డ భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన చైతన్య మూర్తి యువతకు స్ఫూర్తి మహానీయుడు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలు, స్వామి వివేకానంద 162వ జయంతి పురస్కరించుకుని చిల్కానగర్ చౌరస్తాలో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.మిమ్ములను బలవంతులుగా చేసే ప్రతి ఆశయాన్ని స్వీకరించండి, బలహీనపరిచే ప్రతి ఆలోచననూ తిరస్కరించండి.ప్రతి రోజు ఒక్కసారైనా మీతో మీరు మాట్లాడుకోండి. లేకపోతే రోజూ ఒక అద్భుతమైన వ్యక్తితో మాట్లాడే అవకాశాన్ని మీరు కోల్పోతారు.నీ వెనుకాల ఏముంది, ముందేముంది అనేది నీకు అనవసరం. నీలో ఏముంది అనేది ముఖ్యం.ఏ పరిస్థితులలో ఉన్నా నీ కర్తవ్యం నీకు గుర్తుంటే జరగాల్సిన పనులు అవే జరుగుతాయి. అంటూ మనలో నోతనుత్తేజాన్ని నింపి నిత్యం నడిపించే ఆ మహనీయుడి జయంతి సందర్భంగా, జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు చిలుక నగర్ బిజెపి డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ అన్నారు,

## పరమేశ్వర్ రెడ్డి ని కలిసిన పద్మశాలి సంఘం నాయకులు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 (నిజం చెబుతాం పద్మశాలి కుటుంబాలకు ప్రత్యేక స్మశాన వాటిక కోసం ప్రభుత్వ స్థలం కేటాయింపు కొరకుఉప్పల్ చిల్కనగర్ లో పద్మశాలిలు1200 కుటుంబాలు నివసిస్తున్నారువారికి ప్రత్యేక స్మశాన వాటిక కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించామని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల్ల పరమేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పాశికంటి నాగరాజు, సామల కృష్ణ,,యెన్నం రాజేందర్, సామల నాగరాజు,కదవేరు మహేందర్,ఏడేల్లి నరేష్, గుల్లపల్లి నాగరాజు,దాసు సురేష్,లోకనదం,చంద్రం, సకినల ప్రసాద్,బెజగం శ్రీనివాస్, రేణుకా, మల్లేష్, ప్రభాకర్ పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సెయింట్ థామస్ చర్చీలో ఆత్మీయ సమావేశం ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 (నిజం చెబుతాం)హబ్సిగూడ లోని సెయింట్ థామస్ ఎస్పీజీ చర్చిలో ఆదివారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి క్రైస్తవుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ జాన్ జితేందర్ ప్రసాద్ వినోద్,దానం,దేవ్,ప్రేమ్, చార్లెస్ విజయ్ కుమార్ ,బొపన్న సుధాకర్ రెడ్డి విజయ్ కుమార్ ,పేట మురళి ముదిరాజ్ ,ధర్మేందర్ నాయక్ ,మార్తా ఉపేందర్ రెడ్డి ,రాజన్న ,వాసు నాయక్ పాల్గొన్నారు,

## రోడ్డు భద్రత మాసోత్సవాలలో సంక్రాంతి పండగ ఉప్పల్ ఆర్టీవో ఆఫీస్ లో ముగ్గుల పోటీలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 ( నిజం చెబుతాం)రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సంక్రాంతి సందర్భంగా ఆదివారం ఉప్పల్ ఆర్టీవో ఆఫీస్ ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ట్రాఫిక్ పై అవగాహన కల్పించాలని నిర్వహించిన ఈ పోటీలలో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిటిఓ ఎం. రఘునందన్ గౌడ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జీ. లక్ష్మీ మాధవి, ఎంవిఐలు ఉమా, శ్రీనివాస్, కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఫోటోతో ఫోటోతో పతంగుల పంపిణీ



**- టిఆర్ఎస్ నాయకులు కాలేరు జై నవీన్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 12 (నిజం చెబుతాం)ఉప్పల్ అప్పిగూడ స్ట్రీట్ నెంబర్ వన్ టిఆర్ఎస్ నాయకులు కాలేరు జై నవీన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఆదివారం శివుడ స్వీట్ నెంబర్ వన్ చౌరస్తాలో టిఆర్ఎస్ నాయకులు కాలేరు జై నవీన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని యువకులు, బాలల కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఫోటోతో ప్రత్యేకంగా పతంగులను తయారు చేయించారు. వీటిని ఆదివారం ఉదయము హబ్సిగూడలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కాలనీవాసులు బాలలు, బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు